సంపుటి : 18
సంచిక : 164
Vol : 18
Issue : 164

RNI NO: TEL/TEL/2009/28544

తెలంగాణ & ఆంధ్రప్రదేశ్

# పీపుల్స్ డైరీ

సమగ్ర వార్తా దినపత్రిక

విలువలతో కూడిన నిఖార్సయిన జర్నలిజం

Editor : KONDAPARTHI KIRAN
CELL : 9493019044

వరంగల్, బుధవారం 26 ఆగస్టు 2026
Warangal, Wednesday 26 August 2026

పేజీలు : 08
వెల రూ : 4-00

Pages : 08
Price : 4-00

www.epaper.peoplesdairynews.com
www.peoplesdairynews.com

Published From Warangal : Circulated in Hyderabad, Rangareddy, Warangal, Khammam, Nalgonda, Medak, Karimnagar, Nizamabad & TG All Districts



WANTED
పీపుల్స్ డైరీ
దినపత్రిక తెలంగాణ & ఏపీలోని వివిధ జిల్లాల్లో పనిచేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
◆ హనుమకొండ ◆ కరీంనగర్
◆ భూపాలపల్లి ◆ పెద్దపల్లి/రామగుండం
◆ జనగామ ◆ మహబూబాబాద్
◆ హైదరాబాద్ ◆ నిజామాబాద్
Cell : 9493019044
9618509859


# కులాల లెక్కల్లో ఆ పద్ధతిని మార్చండి..



## ప్రధాని మోదీకి రాహుల్‌గాంధీ, మల్లికార్జున ఖర్గే లేఖ

**పీపుల్స్‌డైరీ-న్యూఢిల్లీ :** కులగణనలో వివరాల సేకరణ విధానంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అభ్యంతరం వ్యక్తంచేశారు. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోదీకి ఇద్దరూ సంయుక్తంగా లేఖ రాశారు. ప్రస్తుతం ప్రతిపాదించిన 'ఓపెన్ ఎండెడ్' విధానాన్ని మార్చి.. కులాల పేర్లతో కూడిన డ్రాప్‌డౌన్ జాబితాను అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ప్రస్తుత విధానంలో వ్యక్తులు తమ కులం పేరును ఎలా చెబితే అలా నమోదు చేస్తారని ఖర్గే, రాహుల్ పేర్కొన్నారు.

ఒకే కులానికి ప్రాంతాలను బట్టి వేర్వేరు పేర్లు, ఉపకులాలు, భాషా రూపాలు ఉండే అవకాశం ఉందని తెలిపారు. దీంతో ఒకే కులానికి చెందినవారి వివరాలు వేర్వేరు పేర్లతో నమోదైతే.. ఆ కులం వేలాది ఎంట్రీలుగా విడిపోయే (మిగతా 2లో...)



# వేటుకు వెనకడుగు?

- సురేఖపై నిర్ణయం వాయిదా వేసే ఛాన్స్?
- ఆచితూచి అధిష్టానం అడుగులు
- ఓరుగల్లులో గట్టి పట్టు ఉన్న కొండా దంపతులు
- రానున్న గ్రేటర్ వరంగల్ ఎన్నికల్లో నష్టం అంచనా...
- పలు సమీకరణాల దృష్ట్యా కఠిన చర్యలకు పార్టీ వెనక్కి...?
- చర్యలు తీసుకోకుంటే కొండా వ్యతిరేక వర్గం నుంచి పెరుగనున్న ఒత్తిడి
- కొండా వ్యవహారం ముగింపు పార్టీకి సవాలే...

**పీపుల్స్‌డైరీ-పొలిటికల్ బ్యూరో :** తెలంగాణ కాంగ్రెస్‌లో మంత్రి కొండా సురేఖ వ్యవహారం రోజురోజుకూ రాజకీయంగా కీలక మలుపులు తిరుగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై సురేఖ కుమార్తె చేసిన తీవ్ర వ్యాఖ్యల నేపథ్యంలో పార్టీ అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్న చర్చ హాట్‌టాపిక్‌గా మారింది. మంత్రి పదవి నుంచి సురేఖను తప్పిస్తారా? పార్టీ పరంగా కఠిన చర్యలు తీసుకుంటారా? లేక వివాదాన్ని సద్దుమణిగేలా చేస్తారా? అనే చర్చ నిత్యం విన్పిస్తోంది. అయితే, ఈ వ్యవహారంలో సీఎం రేవంత్‌రెడ్డి మౌనం, పార్టీ అధిష్టానం నిర్ణయంలో జాప్యం వెనుక రాజకీయంగా పలు సున్నితమైన కారణాలు ఉన్నాయన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి.

**ఎన్నికల వేళ.. ఆచితూచి అడుగులు**

రానున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు కాంగ్రెస్‌కు అత్యంత కీలకంగా మారుతున్నాయి. ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ ప్రాంతంలో కొండా సురేఖకు ఉన్న స్థానిక రాజకీయ పట్టు పార్టీ నాయకత్వాన్ని ఆలోచనలో పడేస్తున్నట్లు రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. ఈ సమయంలో ఆమెపై కఠిన చర్యలు తీసుకుంటే దాని ప్రభావం ఎన్నికలపై పడే అవకాశం ఉందన్న ఆందోళన కాంగ్రెస్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. మంత్రి పదవి నుంచి సురేఖను తొలగిస్తే.. ఒక బీసీ మహిళా మంత్రిపై కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయంగా వ్యవహరించిందన్న ప్రచారాన్ని ప్రతిపక్షాలు ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లే అవకాశం ఉంది. ఎన్నికల సమయంలో ఈ అంశం రాజకీయంగా కాంగ్రెస్‌కు ఇబ్బందికరంగా మారే అవకాశాన్ని పార్టీ నాయకత్వం (మిగతా 2లో...)



# 11 మంది నకిలీ డాక్టర్ల అరెస్ట్

- హైదరాబాద్‌లో వైద్యుల దందా గుట్టురట్టు..
- నకిలీ సర్టిఫికెట్లతో వైద్యం..
- వెలుగులోకి సంచలన విషయాలు...



పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ : హైదరాబాద్‌లో నకిలీ వైద్యుల దందా మరోసారి వెలుగులోకి రావడం తీవ్ర కలకలం రేపుతోంది. మెడిసిన్ చదవకుండానే ఫేక్ సర్టిఫికెట్లతో డాక్టర్లుగా చలామణి అవుతూ ప్రజలకు వైద్యం చేస్తూ.. వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న 11 మందిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నగరంలోని జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ సహా పలు ప్రాంతాల్లో ప్రత్యేకంగా నిర్వహించిన ఆపరేషన్‌లో ఆ నకిలీ డాక్టర్లను పట్టుకున్నట్లు తెలిపారు. పోలీసుల ప్రాథమిక విచారణ ప్రకారం.. నిందితుల్లో కొందరు ఇతర రాష్ట్రాల్లోని ప్రముఖ యూనివర్సిటీల (మిగతా 2లో...)



# ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు సూసైడ్

**శ్రీశైలంలోని ఒక సత్రంలో ఘటన**

**పీపుల్స్‌డైరీ-శ్రీశైలం :** పవిత్ర శైవక్షేత్రం శ్రీశైలంలో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు ఆత్మహత్యకు పాల్పడటం కలకలం రేపింది. దైవదర్శనానికి వచ్చిన కుటుంబ సభ్యులు వడ్డెర సత్రంలో ఇద్దరు పురుషులు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకోగా, స్నానాల గదిలో మరో ముగ్గురు మహిళలు విగతజీవులుగా పడి ఉన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతులు మల్లేశ్వరి, శ్రీదేవి, ఆదిలక్ష్మి, సుధాకర్, మణికంఠగా పోలీసులు గుర్తించారు. ఆర్థిక ఇబ్బందులతోనే బలవనర్మణం చేసుకున్నట్లుగా అనుమానిస్తున్నామని ఆత్మకూరు డీఎస్పీ రామాంజనేయులు తెలిపారు. వీరంతా ఏపీలోని సత్యసాయి పుట్టపర్తి జిల్లాలోని బత్తులపల్లి గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# జూబ్లీహిల్స్ సీఐ సస్పెన్షన్

- కేసు దర్యాప్తుల్లో అలసత్వమే కారణం

## సీఐపై వేటుకు కారణమైన సుమంత్ కేసు..





**పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ :** మంత్రి కొండా సురేఖ మాజీ ఓఎస్డీ సుమంత్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించారనే ఆరోపణలతో జూబ్లీ హిల్స్ పోలీస్ స్టేషన్ సీఐ ముత్తు యాదవ్‌పై ఉన్నతాధికారులు సస్పెన్షన్ వేటు వేశారు. ఈ కేసులో ఎఫ్ఐఆర్ నమోదు చేయడంలో అలసత్వం వహించడంతో పాటు.. కేసు నమోదైన తర్వాత నిందితుడిని అదుపులోకి తీసుకునే విషయంలోనూ నిర్లక్ష్యంగా వహించారనే ఆరోపణలపై పోలీస్ ఉన్నతాధికారులు ఈ చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే సీఐ ముత్తు యాదవ్ కేవలం 3 వారాల క్రితమే జూబ్లీహిల్స్ ఇన్‌స్పెక్టర్‌గా (మిగతా 2లో...)

# హైదరాబాద్ ఆస్పత్రులు కిటకిట

- పెరుగుతున్న జ్వరం, జలుబు, దగ్గు
- వైద్యారోగ్యశాఖ అధికారులు కీలక ప్రకటన

**పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ :** హైదరాబాద్‌లో జ్వరం, జలుబు, దగ్గు, గొంతునొప్పి వంటి ఇన్‌ఫ్లుయెంజా తరహా లక్షణాలతో ఆసుపత్రులకు వచ్చే రోగుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. పొరుగు కర్ణాటకలో 4 వేలకు పైగా హెచ్1ఎన్1 (స్వైన్‌ఫ్లూ) కేసులు, ఢిల్లీలో దాదాపు 2 వేలకు కేసులు నమోదైన నేపథ్యంలో తెలంగాణ వైద్యశాఖ అప్రమత్తమైంది. తెలంగాణలో ఇప్పటివరకు స్వైన్‌ఫ్లూ కేసులు నిర్ధారణ కాలేదని వైద్యారోగ్యశాఖ అధికారులు స్పష్టం చేశారు. అయితే నల్లకుంట ప్రభుత్వ ఫీవర్ ఆసుపత్రిలో రోజుకు సుమారు 450 నుంచి 500 మంది వరకు జ్వరం, జలుబు, దగ్గు, గొంతునొప్పి వంటి (మిగతా 2లో...)



# పదేళ్లు పూర్తి..

- అప్రతిహతంగా యూపీఐ సేవలు..
- డిజిటల్ చెల్లింపుల్లో భారత్ హవా




**పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ :** భారత ఆర్థిక వ్యవస్థ రూపురేఖలను సమూలంగా మార్చేసిన యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) అందుబాటులోకి వచ్చి మంగళ వారం నాటికి సరిగ్గా పదేళ్లు పూర్తయింది. ఒకప్పుడు జేబులో నోట్లు లేనిదే బయటకు రాలేని పరిస్థితి నుంచి, నేడు చేతిలో పైసా పట్టుకోకుండా దేశ విదేశాలు తిరిగే స్థాయికి డిజిటల్ విప్లవం చేరుకుంది. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అభివృద్ధి చేసిన ఈ డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ పదేళ్ల కాలంలో అద్భుతమైన ప్రగతిని సాధించి, (మిగతా 2లో...)

# కారుకు కిస్సులు...

- వైరల్ కోసం తంటాలు
- భారీ జరిమానా విధించిన ట్రాఫిక్ పోలీసులు

2లో



# వేటుపై వెనుకడుగు..!?





(మొదటి పేజీ తరువాయి)

విస్మరించడం లేదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**వేటు వేస్తే.. కొత్త సమస్యలు?**

కొండా సురేఖపై చర్యలు తీసుకోవడం ఒక సమస్యకు ముగింపు కాకుండా మరో సమస్యకు ఆజ్యం పోసే అవకాశం ఉందన్న చర్చ కూడా కాంగ్రెస్ వర్గాల్లో సాగుతోంది. ఒకవేళ ఆమెను మంత్రి పదవి నుంచి తొలగిస్తే.. అనంతరం సురేఖ చేసే రాజకీయ వ్యాఖ్యలు, ఆరోపణలు ప్రతిపక్షాలకు బలమైన ఆయుధాలుగా మారవచ్చన్న అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే కాంగ్రెస్‌లో అంతర్గతంగా ఉన్న అసంతృప్తి, వర్గ విభేదాలు సందర్భానుసారం బయటపడుతున్నాయి. ఇలాంటి సమయంలో సురేఖపై కఠిన చర్యలు తీసుకుంటే రేవంత్‌రెడ్డి వ్యతిరేక వర్గాలకు అది రాజకీయంగా కలిసొచ్చే అవకాశం ఉందన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఈ పరిణామం పార్టీ అంతర్గత విభేదాలను మరింత తీవ్రతరం చేసే ప్రమాదం ఉందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

సురేఖ వ్యవహారాన్ని వెంటనే తేల్చేస్తే రాజకీయంగా నష్టం జరిగే అవకాశముందా? లేక చర్యలు తీసుకోకపోతే పార్టీలోనే అసమ్మతి మరింత పెరుగుతుందా? అన్నది కాంగ్రెస్ నాయకత్వానికి చిక్కుగా మారినట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

ప్రస్తుతం వినిపిస్తున్న చర్చల ప్రకారం కొండా సురేఖపై ఏదో ఒక సమయంలో చర్యలు తీసుకున్నా.. అవి కఠినంగా కాకుండా నామమాత్రంగా ఉండే అవకాశముందని పార్టీ వర్గాల్లో ఊహాగానాలు సాగుతున్నాయి. అయితే దీనిపై కాంగ్రెస్ అధిష్టానం నుంచి అధికారికంగా ఎలాంటి స్పష్టత లేదు.

**ముందు నుయ్యి.. వెనుక గొయ్యి!**

కొండా సురేఖ వ్యవహారం ఇప్పుడు కాంగ్రెస్ నాయకత్వానికి ముందు నుయ్యి.. వెనుక గొయ్యి అన్న పరిస్థితిని తలపిస్తోందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. చర్యలు తీసుకుంటే ఒక రకమైన రాజకీయ నష్టం.. తీసుకోకపోతే పార్టీలో అసమ్మతి వర్గాల నుంచి ఒత్తిడి పెరిగే అవకాశం. దీంతో ఈ వివాదాన్ని ఎలా ముగించాలన్నది అధిష్టానానికి సవాల్‌గా మారింది.

ప్రస్తుతం సురేఖ వివాదం కొనసాగుతూనే ఉంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాత్రం బహిరంగంగా స్పందించకుండా మౌనం పాటిస్తున్నారు. ఈ మౌనం వెనుక రాజకీయ వ్యూహమా? ఎన్నికల లెక్కలా? లేక పార్టీ అంతర్గత సమీకరణాలను దృష్టిలో పెట్టుకున్న ఆచితూచి అడుగా? అన్నది ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర చర్చగా మారింది.

# పదేళ్లు పూర్తి..

(మొదటి పేజీ తరువాయి)

దేశ ప్రజల నిత్య జీవితంలో అంతర్భాగంగా మారింది.

2016లో కేవలం 21 బ్యాంకులతో ప్రారంభమైన యూపీఐ, భీమ్ యాప్‌తో సేవలు 2018 నాటికి డైనమిక్ క్యూఆర్ కోడ్స్, ఇన్‌వాయిస్ ఇన్ ది ఇన్‌బాక్స్, యూపీఐ మ్యాండేట్స్ వంటి ఫీచర్లతో వినియోగదారుల్లో మంచి రెస్పాన్స్ తెచ్చుకున్నాయి. దీంతో ప్రభుత్వం యూపీఐ 2.0ను అందుబాటులోకి తీసుకొచ్చింది.

వినియోగదారుల నుంచి వచ్చిన రెస్పాన్స్‌తో 2019లో ఐపీవో దరఖాస్తులకు కూడా యూపీఐ అనుమతి లభించింది. ఫీచర్ ఫోన్ వినియోగదారుల కోసం యూపీఐ 123పే, చిన్న మొత్తాల చెల్లింపుల కోసం పిన్ అవసరం లేని 'యూపీఐ లైట్ , రికరింగ్ చెల్లింపులకు ఆటోపే తదితర సేవలను అందుబాటులోకి తెచ్చింది.

**రికార్డు స్థాయి లావాదేవీలు**

స్టార్టింగ్ స్టేజ్‌లో 2016-17 ఆర్థిక సంవత్సరంలో రూ. 2 కోట్లుగా ఉన్న లావాదేవీలు, 2025-26 నాటికి 24,162 కోట్లకు పైగా పెరిగాయి అంటే కేవలం 10 ఏళ్లలోనే యూపీఐ లావాదేవీలు 12,000 రెట్ల పెరిగాయి. అలాగే యూపీఐ వార్షిక లావాదేవీల విలువ రూ.0.07 లక్షల కోట్ల నుంచి దాదాపు రూ.314 లక్షల కోట్లకు చేరింది చేరింది. అంటే దాదాపు 4,000 రెట్ల వృద్ధి చెందింది. ప్రస్తుతం జూలై 2026 నాటికి దేశవ్యాప్తంగా యూపీఐ పరిధిలో 741 బ్యాంకులు ఉండగా, ఒక్క నెలలోనే రూ. 29.87 లక్షల కోట్ల విలువైన 2,365.8 కోట్ల లావాదేవీలు నమోదయ్యాయి.







# 11 మంది నకిలీ డాక్టర్ల అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి)

పేర్లతో రూపొందించిన నకిలీ డిగ్రీ సర్టిఫికెట్లను ఉపయోగించి క్లినిక్‌లు నిర్వహిస్తున్నట్లు గుర్తించారు.

మరికొందరు ప్రముఖ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల పేర్లను ఉపయోగిస్తూ రోగులకు వైద్యం అందిస్తున్నారనే సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. వైద్య విద్యకు సంబంధించిన సరైన అర్హతలు లేకపోయినా అల్లోపతి వైద్యం చేస్తూ.. రోగులకు మందులు, ఇంజెక్షన్లు, యాంటీబయాటిక్స్ వంటి మందులు ఇస్తున్నట్లు అధికారులు గుర్తించారు. జూబ్లీహిల్స్, సికింద్రాబాద్ జోన్ల పరిధిలో నకిలీ వైద్యులపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించినట్లు తెలుస్తోంది. ఈ తనిఖీల్లో 11 మంది నకిలీ డాక్టర్లను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి నకిలీ సర్టిఫికెట్లు, ప్రిస్క్రిప్షన్ ప్యాడ్లు, అనుమతి లేని మందులు, వైద్య పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులు ఎక్కడెక్కడ క్లినిక్‌లు నిర్వహిస్తున్నారు.. నకిలీ సర్టిఫికెట్లను ఎక్కడి నుంచి పొందారు.. ఎంతకాలంగా ఇలా నకిలీ డాక్టర్లు వైద్యం చేస్తున్నారు.. ఎంతమంది రోగులకు చికిత్స అందించారు అనే అంశాలపై పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. ఈ వ్యవహారం వెనుక మరెవరైనా ఉన్నారా.. నకిలీ విద్యా సర్టిఫికెట్లను తయారు చేసి సరఫరా చేస్తున్న ముఠా ఏదైనా ఉందా అనే కోణంలోనూ విచారణ సాగుతున్నట్లు తెలుస్తోంది.

ఇక.. భారీగా నకిలీ వైద్యుల బాగోతం బయటికి రావడంతో నగర ప్రజలకు పోలీసులు పలు కీలక సూచనలు చేశారు. అర్హతలు లేని వ్యక్తుల వద్ద చికిత్స తీసుకోవడం ప్రాణాంతకంగా మారే అవకాశం ఉందని అధికారులు తీవ్ర హెచ్చరికలు చేస్తున్నారు. మరీ ముఖ్యంగా వైద్యుడి అర్హతలు, రిజిస్ట్రేషన్ వివరాలను నిర్ధారించుకున్న తర్వాతే వారి వద్ద చికిత్స తీసుకోవాలని సూచిస్తున్నారు. నకిలీ వైద్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# కారుకు కిస్సులు...

- వైరల్ కోసం తంటాలు
- భారీ జరిమానా విధించిన ట్రాఫిక్ పోలీసులు




**పీపుల్స్‌డైరీ-వెబ్‌డెస్క్ :** సోషల్ మీడియాలో లైకులు, కామెంట్లు, వ్యూస్, ఫాలోవర్ల కోసం ఈ కాలం యువత ఎంతటి విన్యాసాలకైనా వెనుకాడటం లేదు. విదేశాల్లో ట్రెండవుతున్న ఓ వైరల్ కాన్సెప్టును అనుసరించి.. మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌కు చెందిన ఆదిత్య సికర్వార్ అనే యువకుడు తన సొంత స్విఫ్ట్ కారును కిస్సింగ్ కారుగా మార్చేశాడు. ఆదిత్య ప్రియురాలు ఎర్రటి లిప్‌స్టిక్ సహాయంతో దాదాపు మూడున్నర నుంచి నాలుగు గంటల పాటు శ్రమించి కారు బాడీ అంతటా ఏకంగా 3,400 ముద్దుల గుర్తులను ముద్రించింది. అనంతరం ఆ కారుతో నగరంలో తిరుగుతూ తీసిన వీడియో ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక్కరోజులోనే 55 లక్షలకు పైగా వ్యూస్ సాధించి తీవ్ర సంచలనం సృష్టించింది.

అయితే ఈ కిస్సింగ్ కారుతో ఆదిత్య సికర్వార్ గ్వాలియర్ సిటీ సెంటర్ నుంచి థాటిపూర్ ప్రాంతం వరకు ప్రయాణిస్తున్న సమయంలో రోడ్డుపై వెళ్లే వాహనదారులు, పాదచారుల దృష్టి అంతా ఆ కారుపైనే పడింది. అందరూ వాహనాలు ఆపి మరీ కారును ఆశ్చర్యంగా చూడటంతో ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ ఏర్పడటంతో సాధారణ ప్రజలకు అంతరాయం కలిగింది. రోడ్డుపై ప్రజల ఏకాగ్రతను దెబ్బతీస్తూ.. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించేలా ఈ కారు ప్రయాణం సాగడంతో గ్వాలియర్ ట్రాఫిక్ పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు.

వైరల్ వీడియోలోని కారు నంబర్ ప్లేట్ ఆధారంగా పోలీసులు థాటిపూర్ ప్రాంతంలో వాహనాన్ని కనుగొని దానిని స్వాధీనం చేసుకున్నారు. ట్రాఫిక్ సుబేదార్ అభిషేక్ రఘువంశీ వెల్లడించిన వివరాల ప్రకారం.. రోడ్డుపై ఇతరులకు ప్రమాదకరంగా మారేలా, ట్రాఫిక్ నియమాలను తుంగలో తొక్కి వాహనం నడిపినందుకు గానూ మోటార్ వెహికల్ యాక్ట్ కింద ఆదిత్యకు రూ.5,500 జరిమానాను విధించడమే కాకుండా.. కారుపై ఉన్న గుర్తులన్నింటిని తన సొంత చేతులతో రుద్ది మరీ కడిగించారు.

పోలీసుల వార్నింగ్, జరిమానా దెబ్బతో ఆ యువకుడు తన తప్పును అంగీకరించాడు. రీల్స్ పిచ్చిలో పడి తాను ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించినట్లు ఒప్పుకున్నాడు. సోషల్ మీడియా ఫేమ్ కోసం రోడ్డు భద్రతను పణంగా పెడితే చట్టపరమైన చర్యలు తీవ్రంగా ఉంటాయని ఈ ఘటన మరోసారి రుజువు చేసింది.



# శ్రీభద్రకాళి అమ్మవారికి సారె తెచ్చిన ఆడపడుచులు

వరంగల్ ఆగస్టు 25 (పీపుల్స్‌డైరీ) : వరంగల్ నగరంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవాలయంలో మంగళవారం శ్రావణమాసం సందర్భంగా అమ్మవారికి శంకేసి రమాదేవి గ్రూప్ ఆధ్వర్యంలో సారె అమ్మవారికి మంగళవారం ఇవ్వడం జరిగినది. శ్రావణమాసంలో జరుగుతుందని అందులో భాగంగా రంగసాయిపేట ప్రాంతానికి చెందిన శంకేసి రమాదేవి ఈ కార్యక్రమాన్ని మొదటిసారిగా నిర్వహించామని వారు తెలిపారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థప్రసాదాలు స్వీకరించారు. మహిళా మణులు భక్తిశ్రద్ధలతో తయారుచేసిన పిండి వంటకాలతో అమ్మవారి ఆలయానికి చేరుకొని ఆలయ ప్రధాన పూజారి భద్రకాళి శేషు సమక్షంలో వేదమంత్రాలతో భద్రకాళి వారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఇటికాల సంధ్యారాణి, పెద్ది మమత, మదూరి సంధ్య, అడుప సరిత, దూలం మంజుల, బోరిగం రజిత, కొండ్ర గోపి కోయడ సుజాత, కుల్ల విజయ లక్ష్మీ, ద్రౌపతి రజిత తదితరులు పాల్గొన్నారు

# హైదరాబాద్ ఆస్పత్రులు కిటకిట

(మొదటి పేజీ తరువాయి)

లక్షణాలతో చికిత్స కోసం వస్తున్నారని ఆసుపత్రి ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ మూసా ఖాన్ తెలిపారు. అనుమానితులకు కొవిడ్ ఆర్‌టీ-పీసీఆర్ పరీక్షలతోపాటు ఇన్‌ఫ్లుయెంజా ఏ, బీ పరీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఆగస్టులో ఇప్పటివరకు నిర్వహించిన పరీక్షల్లో ఇన్‌ఫ్లుయెంజా పాజిటివ్‌గా ఎవరూ తేలలేదని వెల్లడించారు.

ప్రైవేటు ఆసుపత్రుల్లోనూ ఫ్లూ తరహా లక్షణాలతో రోజుకు 10 నుంచి 15 మంది వరకు వస్తున్నట్లు వైద్యులు చెబుతున్నారు. అనుమానిత రోగుల రక్త నమూనాలను పరీక్షలకు పంపుతున్నట్లు వైద్యులు పేర్కొంటున్నారు. కొవిడ్ తర్వాత కొందరిలో జలుబు, దగ్గు వంటి లక్షణాలు ఎక్కువకాలం కొనసాగుతున్నాయని అయితే జ్వరం లేదా శ్వాసకోశ లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికీ హెచ్1ఎన్1 పరీక్ష అవసరం లేదని వివరించారు. రాష్ట్రంలో ప్రస్తుతం సాధారణ ఇన్‌ఫ్లుయెంజా తరహా అనారోగ్యాలు, తీవ్రమైన శ్వాసకోశ ఇన్ఫెక్షన్ కేసులు నమోదవుతున్నప్పటికీ.. గతేడాది జనవరి నుంచి ఆగస్టు వరకు నమోదైన కేసులతో పోలిస్తే ఈసారి సంఖ్య తక్కువగా ఉందని వైద్యులు వెల్లడిస్తున్నారు.

కాగా, హెచ్1ఎన్1 ఒక ఇన్‌ఫ్లుయెంజా వైరస్. సాధారణంగా దగ్గు, తుమ్ముల సమయంలో వెలువడే తుంపర్ల ద్వారా వ్యక్తి నుంచి వ్యక్తికి వ్యాపిస్తుంది. జ్వరం, దగ్గు, గొంతునొప్పి, ముక్కు కారడం, ముక్కు మూసుకుపోవడం, ఒళ్లు నొప్పులు, తలనొప్పి, నీరసం, అలసట వంటి లక్షణాలు కనిపించవచ్చు.

అధిక జ్వరం నిరంతరం కొనసాగడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, తీవ్రమైన నీరసం లేదా దగ్గు మరింత తీవ్రమవడం వంటి లక్షణాలు ఉంటే ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని వైద్యులు సూచిస్తున్నారు. పిల్లల్లో ఐదు రోజులకు మించి జ్వరం కొనసాగితే తప్పనిసరిగా వైద్యుల సలహా తీసుకోవాలని, శిశువుల్లో వేగంగా శ్వాస తీసుకోవడం కనిపిస్తే వెంటనే వైద్య సహాయం పొందాలని సూచించారు. ప్రస్తుతం తెలంగాణలో హెచ్1ఎన్1 కేసులు నిర్ధారణ కాకపోయినా.. ఇతర రాష్ట్రాల్లో కేసుల పెరుగుదల నేపథ్యంలో ఆసుపత్రులు యాంటీవైరల్ మందులు, డయాగ్నస్టిక్ కిట్లను సిద్ధంగా ఉంచుతున్నాయి. ప్రజలు స్వయంగా మందులు వాడకుండా, లక్షణాలు తీవ్రంగా ఉంటే వైద్యుల సలహా తీసుకోవడం కీలకమని అధికారులు సూచిస్తున్నారు.

# కులాల లెక్కల్లో ఆ పద్ధతిని మార్చండి

(మొదటి పేజీ తరువాయి)

ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తంచేశారు. ఇలా జరిగితే కులాల జనాభాపై కచ్చితమైన సమాచారం లభించదని తెలిపారు. ఫలితంగా వెనుకబడిన, అత్యంత వెనుకబడిన, ఇతర అణగారిన వర్గాల స్థితిగతులపై సరైన అంచనా సాధ్యం కాదన్నారు. విద్య, ఉద్యోగాలు, సంక్షేమ పథకాలు, సామాజిక న్యాయానికి సంబంధించిన నిర్ణయాలపై దీని ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా దేశంలో ఓబీసీల వాస్తవ జనాభా ఎంత అన్నది కూడా తేలకపోవచ్చని కాంగ్రెస్ నేతలు అన్నారు. కులగణనలో 'బ్యాక్‌వర్డ్ క్లాస్' అనే పదం చేర్చలేదని లేఖలో ప్రస్తావించారు. కులాల పేర్లతో డ్రాప్‌డౌన్ జాబితా రూపొందించాలని వారు సూచించారు. ఎస్సీ, ఎస్టీల గణనలో ఇదే విధానాన్ని అనుసరిస్తున్నారని తెలిపారు.

సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన వర్గాల ప్రభుత్వ జాబితాలు, ఆంత్రోపాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా వివరాల ఆధారంగా ఈ జాబితాను రూపొందించవచ్చన్నారు. తెలంగాణ, బీహార్ కుల సర్వేల్లోనూ ఇదే విధానాన్ని అనుసరించినట్లు పేర్కొన్నారు. ప్రస్తుత ప్రశ్నావళిని రద్దుచేసి.. రాజకీయ పార్టీలు, నిపుణులు, ప్రజలతో సంప్రదింపులు జరిపిన తర్వాత కొత్త ప్రశ్నావళిని రూపొందించాలని ఖర్గే, రాహుల్ కోరారు.

# సీఐపై వేటుకు కారణమైన సుమంత్ కేసు..

(మొదటి పేజీ తరువాయి)

బాధ్యతలు స్వీకరించారు. ఈ నేపథ్యంలోనే బాధ్యతలు చేపట్టిన కొన్ని రోజులకే ఇలా సస్పెన్షన్‌కు గురికావడం పోలీసు వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ కేసులో పోలీసుల దర్యాప్తు తీరుపై ఉన్నతాధికారులు ప్రత్యేకంగా దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. జూబ్లీహిల్స్‌లోని సుమంత్ ఆఫీసుకు గత నెల 30వ తేదీన చెంగిచెర్లకు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి గొంగిడి హరికృష్ణను డబ్బు వ్యవహారంపై మాట్లాడేందుకు పిలిపించినట్లు పోలీసులు గుర్తించారు. అక్కడ సుమంత్‌తో పాటు అతని అనుచరులు ప్రశాంత్, అరుణ్ కుమార్‌రెడ్డి, కార్తీక్, మహేందర్‌రెడ్డి, రాము సహా పలువురు వ్యక్తులు హరికృష్ణపై ఇనుప రాడ్‌తో దాడి చేసినట్లు ఫిర్యాదు నమోదైంది. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన హరికృష్ణ.. చెంగిచెర్ల పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేశారు. జీరో ఎఫ్‌ఐఆర్ నమోదు చేసి.. ఆ తర్వాత ఆ కేసును జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు ట్రాన్స్‌ఫర్ చేశారు. అయితే ఈ వ్యవహారం బయటకు రావడంతో సుమంత్ తన ఫోన్లు స్విచ్ఛాఫ్ చేసి పరారైనట్లు పోలీసులు చెబుతున్నారు. ప్రస్తుతం ఆయన కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి.

సుమంత్‌ను పట్టుకునేందుకు జూబ్లీహిల్స్ పోలీసులు ఇప్పటికే మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. టాస్క్‌ఫోర్స్ పోలీసులు కూడా మరో బృందంతో గాలింపు చేపట్టినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ కేసులో నలుగురిని అరెస్ట్ చేశారు. సుమంత్ డ్రైవర్ నవీన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు. ఇదిలా ఉండగా.. సుమంత్ కేసులో ఎఫ్‌ఐఆర్ నమోదు, నిందితుడి అరెస్టు విషయంలో జూబ్లీహిల్స్ సీఐ ముత్తు యాదవ్ వ్యవహరించిన తీరుపై ఉన్నతాధికారులు సమీక్షించిన తర్వాత సస్పెన్షన్ నిర్ణయం తీసుకున్నారని పోలీస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# వెంకటస్వామికి కురుమల ఘన సన్మానం

**వరంగల్ ఆగస్టు 25 (పీపుల్స్‌డైరీ) :** వరంగల్ నగరంలోని బార్ధన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షునిగా కోరే వెంకటస్వామి ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా మంగళవారం రామ్‌కి లోని వారి స్వగృహానికి వరంగల్ కురుమ పెళ్లి పందిరి కన్వీనర్లు, అన్న రాజు కురుమ, మండల నరసింహ రాములు కురుమ, నరిగె శ్రీను కురుమ, బండారి అరవింద్ కురుమ, మహబూబాబాద్ జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు చీర అశోక్ కురుమలు వెళ్లి మర్యాద పూర్వకంగా కలిసి వెంకటస్వామిని శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అన్న రాజు కురుమ మాట్లాడుతూ వెంకటస్వామి బార్ధాన్ మర్చంట్ అసోసియేషన్ సంబంధించిన ప్రతి విషయంలో మీరు ముందుంటూ సంఘం అభివృద్ధి పథంలో నడపాలని మరెన్నో పదవులకు అధిరోహించాలని వారు తెలిపారు.



# వనమహోత్సవంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

- **వనమహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎస్సార్..**
- **పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత**




**రేగొండ, ఆగస్ట్ 25 పీపుల్స్ డైరీ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం తిరుమలగిరి గ్రామంలోని బుగులోని జాతర దేవాలయం సమీపంలో జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో "మన అడవి -- మన భవిష్యత్తు, పచ్చదనం పెంచడం -- ప్రాణాలను కాపాడుదాం" అనే నినాదంతో వనమహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ప్రకృతి మానవాళికి అమూల్యమైన వరమని, అడవులు, చెట్లు మానవ జీవనానికి ప్రాణాధారమని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే మొక్కల పెంపకాన్ని ప్రజా ఉద్యమంగా మార్చాలని సూచించారు. కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యేకు జిల్లా అటవీ శాఖ అధికారులు, సిబ్బంది, పాఠశాల విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచుకుని మొక్కలను నాటి వాటి సంరక్షణలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా అటవీ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక సర్పంచ్ చల్లగురుగుల సుదర్శన్, జిల్లా నాయకులు గుటోజు కిష్టయ్య, నాయినేని సంపత్ రావు, నడిపల్లి విజ్జన్ రావు, మోడెం ఉమేష్ గౌడ్, మేకల భిక్షపతి, ఎర్రబెల్లి రవీందర్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పున్నం రవి, నాయకులు ఇప్పకాయల నర్సయ్య, ఏనుగు రవీందర్ రెడ్డి, నిమ్మల విజేందర్, పల్నాటి శ్రీనివాస్, జంగేటి సుధాకర్, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కెమిస్ట్రీలో డాక్టరేట్ సాధించిన డ్యాగల శాలిని

- **క్యాన్సర్ చికిత్స, నానో మెడిసిన్‌పై విశేష పరిశోధనలు**

**భీమదేవరపల్లి, ఆగస్టు 25 (పీపుల్స్ డైరీ ) :** బిట్స్ పిలానీ (హైదరాబాద్ క్యాంపస్) కెమిస్ట్రీ విభాగం నుంచి డ్యాగల శాలిని పిహెచ్‌డీ (Ph.D) డాక్టరేట్ పట్టా సాధించారు .ప్రొఫెసర్ సుబిత్ కుమార్ సాహా పర్యవేక్షణలో »»Design and physico chemical insights of Surfactant and polymer-based Hybrid Nano materials For Advanced pharmaceutical Applicationsμμ అనే అంశంపై ఆమె సమర్పించిన పరిశోధనా గ్రంథానికి గాను విశ్వవిద్యాలయం ఈ డాక్టరేట్ ప్రకటించింది. శాలిని పరిశోధనలు ప్రధానంగా క్యాన్సర్ చికిత్స, జన్యు పంపిణీ (+వఅవ ణవశ్రీఱఙవతీఎ),న్యూరో డీజెనరేటివ్ వ్యాధుల నివారణకు ఉపయోగపడే "నానో మెడిసిన్" అభివృద్ధిపై సాగాయి. విద్యాభ్యాసం: పాఠశాల ఉపాధ్యాయురాలైన తల్లి సత్యవతి ప్రోత్సాహంతో ముల్కనూర్ విద్యాభారతి పాఠశాల, హన్మకొండ విద్యారణ్య, తేజస్వి పాఠశాలల్లో బడి చదువు పూర్తి చేశారు. అనంతరం హన్మకొండ SR కాలేజీలో ఇంటర్ (Bi.P.C), వాగ్దేవి కళాశాలలో B.Sc, హైదరాబాద్ కోఠి మహిళా విశ్వవిద్యాలయంలో M.Sc చదివి అన్నింటిలోనూ ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. పరిశోధనలు �particle ప్రచురణలు: Ph.D పరిశోధనా కాలంలో అంతర్జాతీయ జర్నల్స్‌లో 11 పరిశోధనా పత్రాలు, ఒక అధ్యయన పుస్తకం ప్రచురించడంతో పాటు 5 పేటెంట్లను దాఖలు చేశారు. ఫెలోషిప్ ఽ ఇంటర్న్‌షిప్‌లు: ప్రతిష్ఠాత్మక 'ఐజుజ్ఞా ఫెలోషిప్' సాధించి తైవాన్‌లోని నేషనల్ చెంగ్ కుంగ్ యూనివర్సిటీ (NCKU)లో పరిశోధనలు చేశారు. అలాగే ముంబైలోని బాబా అణు పరిశోధనా కేంద్రం (BARC), హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (ఎజఖ)లలో ఇంటర్న్‌షిప్‌లు పూర్తి చేశారు. అవార్డులు ఽ అంతర్జాతీయ గుర్తింపు: జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో పరిశోధనా పత్రాలు సమర్పించి 'ఉత్తమ పోస్టర్/ఓరల్ ప్రజెంటేషన్' అవార్డులు, గోల్డ్ మెడల్ సాధించారు. ఆమె పరిశోధనా పటిమకు గుర్తింపుగా చైనాలోని 'హార్బిన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ', 'షెన్‌జెన్ ఇన్‌స్టిట్యూట్' ల నుండి రెండు 'పోస్ట్ డాక్టోరల్' అవకాశాలతో పాటు అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగావకాశాలు లభించాయి.



**కుటుంబ సభ్యులు ,ఉపాధ్యాయ సంఘాల హర్షం**

తమ వంశంలోనే మొట్టమొదటి డాక్టరేట్ సాధించి, మానవాళికి ఎంతో ఉపయోగపడే క్యాన్సర్ నానో మెడిసిన్‌పై పరిశోధనలు చేసిన శాలిని తమ కూతురు కావడం ఎంతో గర్వంగా ఉందని తండ్రి డ్యాగల సారయ్య, తల్లి డ్యాగల సత్యవతి, సోదరుడు డ్యాగల సాయి పవన్ ఆనందం వ్యక్తం చేశారు. డ్యాగల శాలినిని తెలంగాణ టీచర్స్ యూనియన్ రాష్ట్ర గౌరవ సలహాదారు డాక్టర్ ఏరుకొండ నరసింహ స్వామి, తెలంగాణ ఉపాధ్యాయ మిత్ర మండలి అధ్యక్షుడు అనంతుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కాసగాని సురేష్, ఆర్థిక కార్యదర్శి వలస సతీష్ తదితరులు ఘనంగా అభినందించారు.

# భీమదేవరపల్లి కేజీబీవీలో హెచ్ఐవీ పై అవగాహన సదస్సు



**భీమదేవరపల్లి: ఆగస్టు 25 (పీపుల్స్ డైరీ ) :** హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం లో మంగళవారం రోజున YRG కేర్ ఎల్‌డబ్ల్యూఎస్ సంస్థ ఆధ్వర్యంలో హెచ్ఐవీ , ఎస్‌టీఐ , టీబీ వ్యాధులపై విద్యార్థినులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. పాఠశాల స్పెషల్ ఆఫీసర్ పి . జ్యోతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వైఆర్జీ కేర్ సీఎల్డబ్ల్యూ కె. లలిత ఈ సందర్భంగా మాట్లాడుతూ, "హెచ్ఐవీ అనేది అంటువ్యాధి కాదు... మనం చేసుకునే పొరపాట్ల వల్ల అంటించుకునే వ్యాధి" అని స్పష్టం చేశారు. హెచ్ఐవీ ప్రధానంగా నాలుగు మార్గాల ద్వారా వ్యాప్తి చెందుతుందని ఆమె వివరించారు: సురక్షితం కాని లైంగిక సంబంధాల ద్వారా, క్రిమిరహితం (స్టెరిలైజ్) చేయని సూదులు, సిరంజిలు ఉపయోగించడం ద్వారా, పరీక్షించని రక్తాన్ని ఎక్కించడం ద్వారా, హెచ్ఐవీ ఉన్న తల్లి నుండి పుట్టబోయే బిడ్డకు వ్యాపించడం జరుగుతుందని తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరూ హెచ్ఐవీపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ప్రతి ఆరు నెలలకొకసారి సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళి ఉచితంగా హెచ్ఐవీ, ఎస్‌టీఐ, టీబీ పరీక్షలు చేయించుకోవాలని కోరారు. పరీక్షలు చేయించుకున్న వ్యక్తుల వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతారని తెలిపారు. హెచ్ఐవీతో జీవిస్తున్న వారిని కించపరచడం గానీ, సమాజం నుండి దూరం పెట్టడం గానీ చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. బాధితుల పట్ల వివక్ష చూపితే రూ. 1,00,000 (లక్ష రూపాయలు) జరిమానాతో పాటు ఒక సంవత్సరం జైలు శిక్ష పడుతుందని స్పష్టం చేశారు. హెచ్ఐవీ, ఎస్‌టీఐ, టీబీలకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా టోల్ ఫ్రీ నంబర్ 1097 కు కాల్ చేయవచ్చని లేదా గూగుల్ ద్వారా సంబంధిత క్యూఆర్ (QR) కోడ్‌ను స్కాన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ P. జ్యోతి, YRG కేర్ ప్రతినిధి ఖ. లలిత, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# కోర్కల్ లో కమ్యూనిటీ పోలీసింగ్ అవగాహన సమావేశం



**వీణవంక ఆగస్టు 26( పీపుల్స్ డైరీ) :** మండలంలోని కోర్కల్ గ్రామంలో జమ్మికుంట రూరల్ సీఐ పులి వెంకటి వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి కమ్యూనిటీ మీటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులకు పోలీస్ శాఖ తరపున పలు అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామంలో గంజాయి మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టడంలో ప్రజలు పోలీసులకు సహకరించాలి. సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి. అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్, లింకులను నమ్మవద్దు. ఏదైనా మోసం జరిగితే వెంటనే 1930 నంబర్ కు కాల్ చేయాలి. రోడ్డు ప్రమాదాల నివారణకు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తగా చూడాలి. బాల్య వివాహాలు, మూఢ నమ్మకాలను ప్రోత్సహించవద్దు. గ్రామంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగినా, ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా తిరిగినా వెంటనే డయల్ 112 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి తెలిపారు. ఈ కార్యక్రమంలో సైకిలింగ్ చేస్తూ గ్రామాల్లో అవగాహన కల్పిస్తూ , ఫిట్‌నెస్ తో పాటు సామాజిక బాధ్యత పై గ్రామ యువతకు అవగాహన కల్పించారు

# ఘనంగా వనమహోత్సవం

**పచ్చని చెట్లు. ప్రగతికి మెట్లు**




**వీణవంక ఆగస్టు 26( పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో మంగళవారం వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ దాసారపు సరోజన రాజేంద్రప్రసాద్‌తో పాటు పాలకవర్గ సభ్యులు, అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు "పచ్చని చెట్లు.. ప్రగతికి మెట్లు" అంటూ నినాదాలు చేస్తూ పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అధికారులు సూచించారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రవి సుధాకర్, ప్రత్యేక అధికారి, ఉప సర్పంచ్ మహేష్, వార్డు సభ్యులు శ్రీకాంత్, కుమార్, కళ్యాణి బిక్షపతి, సమీళ్ల, ఓరెమ్ అనూష అవినాష్, పస్తశీ కుమార్, దాసారపు కొమురయ్య,మోటం రాజు,మార్కెట్ డైరెక్టర్ మాదాసు సునీల్ ఇందిరా క్రాంతి పథకం సిబ్బంది, అధికారులు, ఆశా వర్కర్లు, ఉపాధి హామీ పథకం సిబ్బంది, జి పి సిబ్బంది తోపాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సమీకృత పంటల సాగు పై శిక్షణ

**రేగొండలో రైతులకు శిక్షణ కార్యక్రమం**



**రేగొండ ఆగస్టు 25 పీపుల్స్ డైరీ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం పరిధిలోనీ గ్రామాల రైతులకు మంగళవారం తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం భూపాలపల్లి ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన కేంద్రం శాస్త్రవేతః మధుసూదన్ రెడ్డి ముఖ్యతిదిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావం వల్ల కరువు పరిస్థితి లో రైతులు ఆచరణాత్మక పద్ధతిలో పంటలు సాగు చేయాలని కోరారు. ప్రస్తుతం సాగు చేస్తున్న వరి పంటలో కాండం తొలుచు పురుగు నివారణ కొరకు ఎకరానికి 8 నుంచి 10 కిలోల కార్బోఫురోన్ 3జీ గుళికలు ఇసుకలో కలిపి చల్లుకోవాలన్నారు. పత్తి పంటలో రసం పీల్చుపురులైన పచ్చ దోమ,తెల్ల దోమ,నివారణకు ఎసిటమిప్రైడ్ 0.2 గ్రాములు లేదా ఇమిడా క్లోఫ్రీడ్ 0.3 మిల్లీ లీ ఒక లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ డి ఏ రమేష్,మండల వ్యవసాయ అధికారి వాసుదేవ రెడ్డి,వ్యవసాయ విస్తరణ అధికారులు గోవర్ధన్,ప్రవీణ్,భారత్,ఆయా గ్రామాల ప్రజలు రైతులు పాల్గొన్నారు ..

# హుస్నాబాద్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో వన మహోత్సవం



హుస్నాబాద్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 1 వ వార్డ్ లో వన మహోత్సవం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. చైర్‌పర్సన్ దండి లక్ష్మి మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా, వాటిని సంరక్షించి పెంచడం ద్వారా భవిష్యత్ తరాలకు పచ్చని, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల పరిసరాలు, రహదారుల వెంట మరియు ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటి వాటి సంరక్షణకు బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. హుస్నాబాద్ పట్టణాన్ని పచ్చదనం మరియు పరిశుభ్రతలో ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో వైస్ చైర్ పర్సన్ పద్మ ,ఖీ=ూ సిద్ధార్థ్ కౌన్సిలర్స్ అనూష , లత . తిరుపతి . బొలిశెట్టి రాజు . సంపత్ .మంజుల . వరప్రసాద్ , రమేష్ , వైద్యం కిరణ్ ప్రసాద్ , స్వరూప , కో ఆప్షన్ సభ్యులు గ్లోరినా , ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు

# మొక్కలు నాటడం సామాజిక బాధ్యత

**జగ్గయ్య పేట సర్పంచ్ నడిపెల్లి శాంత బాయ్.**



**రేగొండ ఆగస్టు 25 పీపుల్స్ డైరీ :** గోరికోతపల్లి: ప్రతీ గ్రామంలో మొక్కలను నాటి అవి వృక్షాలుగా ఎదిగే వరకు సంరక్షించడం సామాజిక బాధ్యాత అని జగ్గయ్య పేట సర్పంచ్ నడిపెల్లి శాంత బాయ్ వెంకట్రావ్ అన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హరితహారం లో బాగంగా పంచాయతీ కార్యదర్శి తో కలిసి సర్పంచ్ నడిపెల్లి శాంత బాయ్ వెంకట్రావ్ రోడ్డుకు ఇరువైపులా, గ్రామంలోని ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటారు. రాబో యే తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే మొక్కల పెంపకాన్ని విరివిగా చేపట్టాలని సర్పంచ్ శాంత బాయ్ అన్నారు. ప్రతీ మొక్క వృక్షంగా ఎదిగే వరకు కాపాడే బా ధ్యత గ్రామస్థులదేనని, వారి సహకారంతో అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మండలాల అధ్యక్షులు, సుధానబోయిన బోయిన ఓం ప్రకాష్,పున్నం రవి,నాయకులు. పత్తి ప్రభాకర్, తోకల సురేందర్ రెడ్డి, దుగ్యాల రాజేశ్వరరావు,మటిక సంతోష్, ఓడ్డాల రాజు,పాతపల్లి సంతోష్, లెంకలపల్లి రవి, అమ్ముల సదయ్య, పోనుగోటి వీరబ్రహ్మం, ఓ డ్డాల శ్రీకాంత్, బండారి దేవేందర్, వావిలాల రమేష్,ముడుపు అశోక్ రెడ్డి ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పల్లెకు పొన్నమన్న..

**భీమదేవరపల్లి మండలంలో ఆగస్టు 30న సవరించిన పర్యటన షెడ్యూల్**

**భీమదేవరపల్లి: ఆగస్టు 25 (పీపుల్స్ డైరీ ) :** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, సంక్షేమ పథకాలు--అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల ముంగిటకు తీసుకెళ్లే లక్ష్యంతో నిర్వహిస్తున్న "పల్లె పల్లెకు పొన్నమన్న.. పల్లె పల్లెలో ప్రజాపాలన" కార్యక్రమంలో భాగంగా భీమదేవరపల్లి మండలంలో ఆగస్టు 30న సవరించిన పర్యటన షెడ్యూల్ విడుదలైంది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామాల వారీగా పర్యటించి ప్రజలతో ముఖాముఖి మాట్లాడనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్లే ప్రయత్నం కొనసాగుతోంది. ముత్తారం, గొల్లపల్లి,ముస్తాఫాపూర్ వీరభద్రనగర్, గట్లనర్సింగాపూర్, బొల్లోనిపల్లి, గ్రామాల పర్యటనలో ప్రజలు తమ సమస్యలను నేరుగా మంత్రి దృష్టికి తీసుకురావడంతో పాటు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై వివరాలు తెలుసుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. సవరించిన షెడ్యూల్ ప్రకారం ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## వన మహోత్సవం లో భాగంగా మొక్కలు నాటిన సర్పంచ్.



**కోహెడ ఆగస్టు 25 (పీపుల్స్ డైరీ) :** నాగసముద్రాల లో సర్పంచ్ పేరుక సరిత రామచంద్రం ఆధ్వర్యంలో వన మహోత్సవం లో భాగంగా మొక్కలు నాటడం జరిగింది .ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ పర్వతం సారయ్య వార్డు సభ్యులు చింతలపల్లి శ్రీనివాస్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ ఫిల్ అసిస్టెంట్ కొండముంజ రాజు గ్రామ పంచాయతీ సిబ్బంది అనిత చిట్యాల శ్రీను కూన సాయిలు ఉపాధి కూలీలు, గ్రామ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయంపై విద్యార్థులకు అవగాహన

**'ఎక్స్‌పర్ట్ టాక్స్'లో ఆధునిక సాగు పద్ధతులపై వివరించిన గంటా సత్యం**




**హసన్‌పర్తి, ఆగస్ట్ 25 (పీపుల్స్ డైరీ) :** వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక మార్పులపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకులు గంటా సత్యం అన్నారు. హసన్‌పర్తిలోని పీఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్ (బాలికల) పాఠశాలలో నిర్వహించిన 'ఎక్స్‌పర్ట్ టాక్స్' కార్యక్రమంలో ఆయన విద్యార్థులకు వ్యవసాయంపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు, తాజా మాజీ 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గంటా సత్యం మాట్లాడుతూ వ్యవసాయం ప్రాధాన్యత, ఆధునిక పద్ధతుల్లో పంటల సాగు, అధిక దిగుబడులు సాధించే విధానాలను వివరించారు. పంటల ద్వారా రైతులు మెరుగైన ఆదాయం పొందేందుకు అనుసరించాల్సిన మార్గాలపై అవగాహన కల్పించారు. వ్యవసాయ రంగంలో సాంకేతికత, ఆధునిక పద్ధతుల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులు వ్యవసాయంపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమం అనంతరం గంటా సత్యంను పాఠశాల ఉపాధ్యాయులు సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు భారతి, అగ్రికల్చర్ ఉపాధ్యాయురాలు స్వాతి, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వన మహోత్సవంలో మొక్కలు నాటిన సర్పంచ్



**శంకరపట్నం పీపుల్స్ డైరీ: ఆగస్టు 25 :** పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, మొక్కలు పెంచడం వలన వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండేందుకు దోహదపడుతుందని సర్పంచ్ ఊకంటి మాధవి మధుకర్ పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కాచాపూర్ గ్రామంలో మంగళవారం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా స్థానిక తహసిల్దార్ కే. సురేఖ, మండల వ్యవసాయ అధికారి జి. వెంకటేష్ మొక్కలు నాటారు. సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలలో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ పచ్చదనం పెరిగితే కాలుష్య నియంత్రణ జరిగి ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపవచ్చు అని సూచించారు. గ్రామంలోని గ్రామపంచాయతీ పరిసరాలలో రహదారికి ఇరువైపులా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంపత్, ఏఎస్ఐ సంపత్, మాజీ సర్పంచ్ గట్టు తిరుపతి గౌడ్, ఉప సర్పంచ్ కృష్ణారెడ్డి, ఏ ఈ ఓ రాజకుమార్, జిపిఓ రాజు, డాక్టర్ శ్రావణి, జాన పట్ల రాజిరెడ్డి, వార్డు సభ్యులు, కుమార్, ఊకంటి రవి, ఫీల్డ్ అసిస్టెంట్ స్వర్ణలత, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, మహిళా సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## క్రైస్తవులకు కోఆప్షన్ పదవి...



**హుస్నాబాద్ టౌన్: (పీపుల్స్ డైరీ) ఆగస్టు 25 :** హుస్నాబాద్ మున్సిపాలిటీలో కోఆప్షన్ పదవిని క్రైస్తవులకు కేటాయించినందుకు హుస్నాబాద్ నియోజకవర్గ పాస్టర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పాస్టర్ల అసోసియేషన్ అధ్యక్షుడు సాల్మన్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని క్రైస్తవుల తరఫున మంత్రి పొన్నం ప్రభాకర్‌కు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. క్రైస్తవుల సంక్షేమం కోసం మంత్రి తీసుకుంటున్న చర్యలకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. కార్యక్రమంలో పాస్టర్లు మలాకీ, ప్రకాష్‌రెడ్డి, ఇజ్రాయిల్, డేవిడ్, సమ్సోను రాజు, బ్రదర్ సోలోమోన్ రాజు, పాస్టర్ విక్రమ్ మోజెస్‌తో పాటు ప్రత్యేక సువార్త బృందం సభ్యులు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డులపై ప్రధాని మోదీ చిత్రం ముద్రించాలి

**హసన్‌పర్తి బీజేపీ నేతల డిమాండ్**



**హసన్‌పర్తి, ఆగస్ట్ 25 (పీపుల్స్ డైరీ) :** నూతన స్మార్ట్ రేషన్ కార్డులపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రాన్ని తప్పనిసరిగా ముద్రించాలని హసన్‌పర్తి మండల బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల బీజేపీ అధ్యక్షుడు మారం తిరుపతి ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకుడు, మాజీ 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ నేతృత్వంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గురుమూర్తి శివకుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతి వ్యక్తికి 5 కిలోల ఉచిత బియ్యం అందిస్తున్నప్పటికీ, రేషన్ కార్డులపై రాష్ట్ర ముఖ్యమంత్రి, పౌరసరఫరాల శాఖ మంత్రి చిత్రాలను ముద్రించి కేంద్ర ప్రభుత్వ సహకారానికి ప్రతీకగా ప్రధాని మోదీ చిత్రాన్ని ముద్రించకపోవడం బాధాకరమన్నారు. కోట్లాది రూపాయల ప్రజాధనంతో స్మార్ట్ రేషన్ కార్డుల ముద్రణ చేపడుతున్నందున, ప్రభుత్వాలు మారినప్పుడల్లా కార్డులపై చిత్రాలు మార్చాల్సిన పరిస్థితి లేకుండా చూడాలని కోరారు. ప్రజాధనం వృథా కాకుండా రేషన్ కార్డుపై ప్రధాని మోదీ చిత్రాన్ని తప్పనిసరిగా ముద్రించాలని హసన్‌పర్తి మండల బీజేపీ పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మారపల్లి రామ చంద్రరెడ్డి, రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకుడు పెద్ది మహేందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ పిట్టల కుమారస్వామి, నాయకులు చల్లగొండ ప్రభాకర్‌రెడ్డి, గంట సత్యం, దాసరి రాజు, చకిలం రాజేశ్వరరావు, తాళ్ల శ్యామ్, పెద్దమ్మ నాగరాజు, పెద్దమ్మ శ్రీనివాస్, దాది మధుసూదన్, శీలం బిక్షపతి, దాట్ల సునీల్, ఇమ్మడి కరుణాకర్, కందుకూరి శ్రీకాంత్, మట్టెడ సుమన్, చల్వారి శంకర్, కోయడ రాజు, ఆర్మీ శ్రీనివాస్, శ్రావణపల్లి రవీంద్రచారి, కడుపికొండ పట్టాభి, ప్రవీణ్‌రెడ్డి, రవీందర్‌గౌడ్, సురేష్‌గౌడ్, తిప్పన్న, రవీందర్, కుంబర్కర్ సాయి తదితరులు, వివిధ పదాధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్

- మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి..
- కొత్తపల్లి గోరి మండలంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**రేగొండ ఆగస్టు 25 పీపుల్స్ డైరీ :** భూపాలపల్లి నియోజకవర్గంలోని కొత్తపల్లి గోరి మండలంలో సుల్తాన్‌పూర్, కొత్తపల్లి గోరి, చిన్నకోడపాక గ్రామాల రైతు వేదికలలో నిర్వహించిన కార్యక్రమాల్లో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని అనేక ప్రజాహిత కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ప్రతి అర్హత గల కుటుంబానికి ఆహార భద్రత కల్పించాలనే లక్ష్యంతో స్మార్ట్ రేషన్ కార్డులను అందిస్తున్నట్లు తెలిపారు. గతంలో ఎన్నో సంవత్సరాలుగా రేషన్ కార్డుల కోసం ఎదురుచూసిన కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తోందని పేర్కొన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా పారదర్శకంగా ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందుతాయని అన్నారు. అనంతరం జగ్గయ్యపేట, సుల్తాన్‌పూర్, గోరుకొత్తపల్లి, చిన్న కోడెపాక, చెన్నాపూర్ గ్రామాల్లో మహిళా సంఘాలకు సంబంధించిన వివో వి ఓ భవనాల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళల ఆర్థిక సాధికారతకు స్వయం సహాయక సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. మహిళా సంఘాలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. వివో భవనాల నిర్మాణం పూర్తయిన తర్వాత మహిళా సంఘాల సమావే శాలు, శిక్షణా కార్యక్రమాలు, ఆర్థిక కార్యకలాపాల నిర్వహణకు ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయ కత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభివృద్ధి, రైతుల సంక్షేమం, పేదల జీవన ప్రమాణాల మెరుగుదలకు కట్టుబడి పనిచేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖ అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్పొరేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలి: నరేష్

- ప్రభుత్వ విద్యారంగాన్ని పటిష్ట పరచాలి
- ఆగస్టు 30న మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా విద్యా సదస్సు



**మేడ్చల్ ఆగస్టు 25 (పీపుల్స్ డైరీ):-** ప్రభుత్వ విద్యారంగాన్ని పటిష్టపరచాలని, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేస్తూ సీపీఎం మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 30న జిల్లా విద్యా సదస్సు నిర్వహించనున్నట్లు సీపీఎం మేడ్చల్ మండల కార్యదర్శి నరేష్ తెలిపారు. ప్రగతి నగర్‌లోని పుచ్చలపల్లి లీలా సుందరయ్య ఫంక్షన్ హాల్‌లో ఉదయం 10:30 గంటలకు ఈ సదస్సు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు, ప్రజాస్వామికవాదులు, విద్యావేత్తలు, తల్లిదండ్రుల సంఘాల ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యారంగాన్ని బలహీనపరుస్తూ ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ వైపు తీసుకెళ్తున్నాయని విమర్శించారు. విద్యా రంగంలో కార్పొరేటీకరణ పెరగడంతో ఫీజుల దోపిడీ విచ్చలవిడిగా సాగుతోందని, దీనివల్ల పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలు నాణ్యమైన విద్యకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యలో అంతరాలు పెరిగి ఆర్థిక స్థాయిని బట్టి విద్యను పొందే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచినా ప్రజలందరికీ ఉచితంగా, నాణ్యమైన విద్య అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. కొఠారి కమిషన్ నుంచి నూతన విద్యా విధానం--2020 వరకు విద్యారంగానికి జీడీపీలో కనీసం 6 శాతం కేటాయించాలనే సిఫారసులు ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం తగిన స్థాయిలో నిధులు కేటాయించడం లేదని అన్నారు. రాష్ట్రాలు కూడా విద్యారంగానికి తగిన బడ్జెట్ కేటాయింపులు చేయాలని డిమాండ్ చేశారు.

**ఉచిత, నాణ్యమైన విద్య అందించాలి**

ప్రజలందరికీ ఉచితంగా నాణ్యమైన విద్య అందించాలని, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టేందుకు సమగ్ర ఫీజు నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని సీపీఎం డిమాండ్ చేస్తోందని నరేష్ తెలిపారు. విద్యను వ్యాపారంగా మార్చే విధానాలను అరికట్టాలని కోరారు.

**బడ్జెట్ పాఠశాలల సమస్యలపై చర్చ**

మేడ్చల్ మండలంలోని ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ మేనేజ్‌మెంట్ అధ్యక్షుడు, కార్యదర్శి, ట్రెజరర్‌లకు ఇప్పటికే సదస్సుకు ఆహ్వానం అందించినట్లు తెలిపారు. జిల్లా విద్యా సదస్సులో బడ్జెట్ పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలపై కూడా చర్చించనున్నట్లు వివరించారు. ప్రభుత్వ సహకారం, తగిన నిధులు లేక బడ్జెట్ పాఠశాలలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, వాటి పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి, అవసరమైన రాయితీలు కల్పించాలని నరేష్ డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలపై విస్తృత చర్చకు వేదికగా నిలిచే ఈ జిల్లా విద్యా సదస్సుకు విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యావేత్తలు, ప్రైవేట్ పాఠశాలల ప్రతినిధులు, ప్రజాసంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# గట్లనర్సింగాపూర్ బస్ షెల్టర్ నిర్మాణానికి ఆర్టీసీ అధికారుల పరిశీలన



**భీమదేవరపల్లి: ఆగస్టు 25 (పీపుల్స్ డైరీ ) :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగాపూర్ గ్రామం బస్ షెల్టర్ పునర్నిర్మాణానికి సంబంధించి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు మంగళవారం వరంగల్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ భాను ప్రసాద్ బస్ స్టాండ్ ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గట్లనర్సింగాపూర్ స్టేజి వద్ద ఉన్న ప్రస్తుత బస్ షెల్టర్ తీవ్రంగా శిథిలావస్థకు చేరడంతో ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గ్రామ సర్పంచ్ బొల్లంపల్లి అజయ్ కుమార్ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లారు. సర్పంచ్ అభ్యర్థనపై వెంటనే స్పందించిన మంత్రి గ్రామస్తులకు సౌకర్యవంతంగా ఉండేలా అతి త్వరలోనే అన్ని నూతన వసతులతో అత్యాధునిక బస్ షెల్టర్ నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. ఈ హామీ అమలులో భాగంగా మంత్రి ఆదేశాల మేరకు ఆర్టీసీ ఉన్నతాధికారుల బృందం మంగళవారం స్థలాన్ని పరిశీలించి, నిర్మాణానికి సంబంధించిన సాంకేతిక వివరాలను సేకరించింది. త్వరలోనే పనులు ప్రారంభించి ప్రయాణికులకు అందుబాటులోకి తెస్తామని అధికారులు తెలిపారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఆర్టీసీ రీజినల్ మేనేజర్ భానుప్రసాద్ గారితో పాటు గ్రామ సర్పంచ్ బొల్లంపల్లి అజయ్ కుమార్, ఆర్టీసి ఈఈ శ్రీకాంత్, ఏఈ మల్లారెడ్డి, ఉపసర్పంచ్ బొడిగె శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి గుడికందుల మధు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొన్నాల మురళి, వార్డు సభ్యులు బొల్లంపల్లి షెడ్రెక్, కాసనగొట్టు సాయిరాం, బొల్లంపల్లి సుశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# దుండిగల్‌లో పచ్చదనం పెంపునకు ప్రాధాన్యం

**వేస్ట్ టు ఎనర్జీ సంస్థలో మొక్కలు నాటిన అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**



**మేడ్చల్ ఆగస్టు 25 (పీపుల్స్ డైరీ):-** మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫైజాన్ అహ్మద్, ఐఏఎస్ పర్యావరణ పరిరక్షణతో పాటు పచ్చదనాన్ని పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. దుండిగల్ వేస్ట్ టు ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రాంగణంలో పరిశ్రమల శాఖ, ఫ్యాక్టరీల శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతాల్లో కాలుష్య నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని సూచించారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యతను సంబంధిత యాజమాన్యాలు తీసుకోవాలని అన్నారు. పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు పరిశ్రమల యాజమాన్యాలు సామాజిక బాధ్యతగా సీఎస్ఆర్, వనమహోత్సవం వంటి కార్యక్రమాల్లో చురుకుగా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జాయింట్ డైరెక్టర్/జనరల్ మేనేజర్ డి. వినయ్ కుమార్, డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ మనోహర్ రెడ్డి, దుండిగల్ వేస్ట్ టు ఎనర్జీ సంస్థ ప్రతినిధులు రమేష్, గోపినాథ్, సిబ్బంది, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలు కేటాయించాలి




## జర్నలిస్టుల పాదయాత్రకు సీపీఎం సంఘీభావం

**సింగరేణి,(కారేపల్లి) ఆగస్టు 25 (పీపుల్స్ డైరీ):** టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ చేపట్టిన వైరా నియోజకవర్గ స్థాయి పాదయాత్ర మంగళవారం కారేపల్లి మండల కేంద్రంలో ప్రారంభమైంది. కారేపల్లి బస్టాండ్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమానికి సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు హాజరై పాదయాత్రకు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ప్రభుత్వాలు, పాలకులు మారుతున్నా జర్నలిస్టుల సమస్య లను పరిష్కరించడంలో చిత్తశుద్ధి చూపడం లేదని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చినా అమలు చేయలేదన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వడం తన మొదటి లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రభుత్వం ఏర్పడి దాదాపు మూడు సంవత్సరాలు గడుస్తున్నా ఇచ్చిన హామీని అమలు చేయడంలో చిత్తశుద్ధి చూపడం లేదని విమర్శించారు. కారేపల్లి మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ స్థలంలో ప్రజా అవసరాల కోసం నిర్మాణాలు చేపడతామని గత పాలకులు శిలాఫలకం ఏర్పాటు చేసి ఏళ్లు గడిచినా ఎలాంటి నిర్మాణాలు జరగ కపోవ డంతో ప్రస్తుతం అది శిథిలావస్థకు చేరుకుందని తెలిపారు. నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కొందరు ప్రైవేట్ వ్యక్తులు ఆక్రమించేందుకు ప్ర యత్నిస్తున్నారని ఆరోపించారు. ఆ స్థలాన్ని పేదలు, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కోసం కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్న లిస్టుల కు ఇళ్ల స్థలాలు కేటాయించడంతో పాటు ఇళ్ల నిర్మాణానికి ఆర్థిక సహాయం, వారి పిల్లలకు ఉచిత విద్య, కుటుంబాలకు ఉచిత వైద్యం వంటి న్యాయమైన డిమాండ్ల సాధన కోసం టీడబ్ల్యూజేఎఫ్ చేపట్టిన పాదయాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు. జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం భవిష్యత్తులో చేపట్టే కార్యక్రమాలకు సీపీఎం సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు. ఇప్పటికైనా ప్రభుత్వం చిత్తశుద్ధితో స్పందించి జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కొండబోయిన నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. కారేపల్లి బస్టాండ్ సెంటర్‌లో ప్రారంభమైన పాదయాత్రకు సీపీఎం నాయకులు స్వాగతం పలికి, కామేపల్లి మండలం వరకు యాత్రలో పాల్గొని వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కే. నరేంద్ర, నాయకులు వజ్జా రామారావు, తలారి దేవప్రకాష్, మక్కా సీతారాములు, బాధావతి శ్రీనివాస్‌తో పాటు వివిధ పార్టీల నాయకులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

# వెంకటేశ్వరపల్లి గ్రామ సమగ్ర అభివృద్ధికి చర్యలు: మంత్రి పొన్నం ప్రభాకర్



**సైదాపూర్ ఆగస్టు 25 ( పీపుల్స్ డైరీ) :** కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం సైదాపూర్ మండలం వెంకటేశ్వరపల్లి గ్రామంలో "పల్లె పల్లెకు పొన్నం అన్న - పల్లె పల్లెలో ప్రజా పాలన" కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. అనంతరం గ్రామ ప్రజల సమక్షంలో అధికారులు, ప్రజాప్రతినిధులతో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామ సమస్యలు, వ్యక్తిగత సమస్యలపై ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

### ప్రజా ప్రభుత్వంలో వెంకటేశ్వరపల్లి గ్రామ ప్రగతి

గ్రామంలో 8 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, అవి పూర్తయ్యాయి. రెండో విడతలో మరిన్ని ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కానున్నాయని మంత్రి తెలిపారు. గృహజ్యోతి పథకం కింద 114 కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించి రూ. 5.55 లక్షల లబ్ధి చేకూరింది. మహాలక్ష్మీ గ్యాస్ సబ్సిడీ కింద 182 కుటుంబాలకు రూ. 56.19 లక్షలు విడుదల య్యాయి. 20 మహిళా సంఘాల గ్రూపులకు రూ. 6.09 లక్షల వడ్డీలేని రుణాలు మంజూరు చేశారు. 7 ఎస్‌హెచ్‌జీలకు రూ. 3.20 కోట్లు విడుదల చేశారు. 60 మంది రైతులకు రూ. 34.73 లక్షల రైతు రుణమాఫీ జరిగింది. 283 మంది రైతులకు రూ. 92.83 లక్షల రైతుభరోసా విడుదలైంది. ఇద్దరు రైతులకు రైతుబీమా కింద రూ. 10 లక్షలు అందాయి. కొత్తగా 34 రేషన్ కార్డులు పంపిణీ చేశారు. గ్రామంలో 61 పెన్షన్లు ఉన్నాయి. మొత్తం 307 రేషన్ కార్డులకు సన్నబియ్యం పంపిణీ జరుగుతోంది. 56 కళ్యాణలక్ష్మి చెక్కులు మంజూరు చేశారు. భూభారతి కింద దరఖాస్తులు స్వీకరించారు. 21 మంది రైతులకు సన్నవడ్ల బోనస్ కింద రూ. 4.78 లక్షలు విడుదలయ్యాయి.

### గ్రామ సమస్యల పరిష్కారానికి హామీ

గ్రామ సర్పంచ్ రాయిశెట్టి చంద్రయ్య గ్రామ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. మిడ్ మానేరు కాలువల ద్వారా సాగునీరు అందుతున్న నేపథ్యంలో కాలువల పునరుద్ధరణతో నీటి సమస్యలు తగ్గాయని తెలిపారు. గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేసేందుకు సుప్రీంకోర్టు తీర్పు వచ్చినందున త్వరగా ప్రాజెక్టు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. బతుకమ్మ ప్రాంత అభివృద్ధికి రూ. 5 లక్షలతో మొరం పోయించాలని, ఎల్ఎండీ--మానేరు కాలువపై బ్రిడ్జి, బతుకమ్మ ప్రాంతానికి వెళ్లేందుకు బ్రిడ్జి నిర్మించాలని కోరారు. కులమతాలకు అతీతంగా కమ్యూనిటీ హాల్ నిర్మాణం, గుడిసెల్లో నివసిస్తున్న వారికి ఇందిరమ్మ ఇళ్లు, వరద నీటి పారుదల కోసం డ్రైనేజీ, గ్రామ పంచాయతీ భవనానికి కాంపౌండ్ వాల్, వైకుంఠధామం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

### యువత క్రీడల్లో రాణించాలి: మంత్రి పొన్నం

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, జలసిరి కింద ప్రతి ఇంటా ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు ఆరుతడి పంటలు సాగు చేయాలని, ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహించాలని కోరారు. ఆయిల్‌పామ్ సాగుకు ప్రభుత్వం సహకారం అందిస్తుందని తెలిపారు. 14-15 సంవత్సరాల బాలికలకు టీకాలు వేయించాలని, గ్రామాల్లో ప్రజలందరూ వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. స్టీల్ బ్యాంక్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ నెల 31వ తేదీ వరకు పెన్షన్ల దరఖాస్తు ప్రక్రియ కొనసాగుతుందని, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, గీత, చేనేత కార్మికులు, బోదకాలు, తలసేమియా, హెచ్‌ఐవీ బాధితులు అర్హత మేరకు పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. యువత, విద్యార్థులు క్రీడల వైపు రాణించాలని మంత్రి పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో క్రీడలను ప్రోత్సహిస్తున్నామని, గ్రామాల్లో క్రీడా కిట్లు అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించి స్పోర్ట్స్ సర్టిఫికెట్లు పొందిన వారికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని చెప్పారు. వెంకటేశ్వరపల్లిలో గుడిసెల్లో నివసిస్తున్న వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని, ఇంకా అర్హులు ఉంటే వారికి కూడా ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. జడ్పీ రోడ్డు నుంచి వెంకటేశ్వరపల్లి వరకు రూ. 11.5 కోట్లతో రహదారి నిర్మాణం త్వరలో చేపడతామని వెల్లడించారు. గ్రామంలో విద్యుత్ హెల్పర్‌ను నియమించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రజా ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. గత పదేళ్లలో నియోజకవర్గంలో 230 ఇళ్లు మాత్రమే నిర్మించగా, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి ఏడాదిలోనే 3,500 ఇందిరమ్మ ఇళ్లు, ప్రస్తుతం మరో 2,500 ఇళ్లు మంజూరు చేశామని వెల్లడించారు. "గ్రామంలో ఏ సమస్య ఉన్నా పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. వన మహోత్సవంలో ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి, దానిని సంరక్షించాలి" అని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల అధికారులు, గ్రామ సర్పంచ్ రాయిశెట్టి చంద్రయ్య, గ్రామ ప్రజలు, రైతులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పెర్కపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం- మంత్రి పొన్నం ప్రభాకర్

- **జడ్పీ రోడ్ నుండి సర్వాయిపేట మీదుగా పేర్కపెల్లి వరకు రూ.11.5 కోట్ల తో త్వరలో పనులు ప్రారంభం**

ప్రజా పాలన ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు - అభివృద్ధి కార్యక్రమాలు జోడెద్దుల్లా పరుగెడుతున్నాయి

కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం సైదాపూర్ మండలం పెర్కపల్లి గ్రామంలో నిర్వహించిన "పల్లె పల్లెకు పొన్నం అన్న - పల్లె పల్లెలో ప్రజా పాలన" కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిల్లి ఎల్లయ్య--లావణ్య దంపతుల నూతన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.

### ప్రజా ప్రభుత్వంలో పెర్కపల్లి గ్రామ ప్రగతి

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో పెర్కపల్లి గ్రామానికి అందుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల వివరాలను మంత్రి వెల్లడించారు. గ్రామంలో 7 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా అన్ని ఇళ్లు పూ-ర్తయ్యాయి. త్వరలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కానున్నాయి. గృహజ్యోతి పథకం కింద 206 కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తూ రూ. 12.10 లక్షల మేర లబ్ధి చేకూరింది. మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ కింద 447 కుటుంబాలకు రూ. 1.30 లక్షలు విడుదలయ్యాయి. గ్రామంలో 330 న్షన్లు ఉన్నాయి. 13 మహిళా సంఘాల గ్రూపులకు రూ. 6.05 లక్షల వడ్డీలేని రుణాలు మంజూరయ్యాయి. 72 మంది రైతులకు రైతు రుణమాఫీ జరిగింది. 380 మంది రైతులకు రూ. 1.62 కోట్ల రైతుభరోసా విడుదలైంది. కొత్తగా 55 రేషన్ కార్డులు పంపిణీ చేశారు. గ్రామంలో మొత్తం 369 రేషన్ కార్డులకు సన్నబియ్యం పంపిణీ జరుగుతోంది. 56 కళ్యాణలక్ష్మి చెక్కులు మంజూరయ్యాయి. భూభారతి కింద 1,742 దరఖాస్తులు నమోదయ్యాయి. 42 మంది రైతులకు రూ. 9.57 లక్షల సన్నవడ్ల బోనస్ విడుదలైంది.

### పెర్కపల్లి అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

గ్రామంలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం పూర్తయిందని గ్రామ సర్పంచ్ మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. తాగునీటి సరఫరా, అంగన్వాడీ భవనం పూర్తి, పీహెచ్‌సీకి వైద్యుల నియామకం, బొమ్మనపల్లి రోడ్డు కనెక్టివిటీ వంటి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ జడ్పీ రోడ్డు నుంచి సర్వాయిపేట మీదుగా పెర్కపల్లి వరకు రూ. 11.5 కోట్లతో రోడ్డు నిర్మాణం పూర్తి చేశామని తెలిపారు. బొమ్మనపల్లి రోడ్డుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. గ్రామానికి రెండు బ్రిడ్జిలు మంజూరు కాగా, రూ. 3.47 కోట్లతో ఒక బ్రిడ్జి పూర్తయిందని, మరో రూ. 3.50 కోట్ల బ్రిడ్జి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న బ్రిడ్జి పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ నెల 27న ఎమ్మార్వో, ఎస్సై, గ్రామస్థులు కలిసి బ్రిడ్జికి సంబంధించిన సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. పోచమ్మ గుడికి విద్యుత్ సౌకర్యం కల్పించాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో మిగిలిన సమస్యలను కూడా దశలవారీగా పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.



### రైతులు, ప్రజలకు మంత్రి సూచనలు

జలసిరి కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని మంత్రి సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు ఆరుతడి పంటల సాగుపై దృష్టి పెట్టాలని, ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహించాలని కోరారు. ఆయిల్‌పామ్ సాగుకు ప్రభుత్వం అవసరమైన సహకారం అందిస్తుందని తెలిపారు. 14--15 సంవత్సరాల బాలికలకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని, గ్రామంలోని ప్రతి ఒక్కరూ వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రజలు స్టీల్ బ్యాంక్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ నెల 31వ తేదీ వరకు పెన్షన్ల దరఖాస్తుల ప్రక్రియ కొనసాగుతుందని మంత్రి తెలిపారు. వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, గీత, చేనేత కార్మికులు, బోదకాలు, తలసేమియా, హెచ్‌ఐవీ బాధితులు తదితర అర్హులు పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు "పెర్కపల్లి గ్రామంలో ఏ సమస్య ఉన్నా పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, సంక్షేమ పథకాలను అందిస్తూ గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తాం" అని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి అధికారులు, గ్రామ సర్పంచ్ పోతరాజు బబిత శ్రీనివాస్ చైర్మన్ సుధాకర్ ఉపసర్పంచ్ పరమేశ్వర్ డిపిఓ శ్రీధర్ సీఈవో రమేష్ ఆర్డిఓ జలాకుమారి ఎమ్మార్వో శ్రీనివాస్ ఎంపీడీవో యాదగిరి సింగిల్ విండో అధ్యక్షులు కొత్త తిరుపతిరెడ్డి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చాడ కొండల్ రెడ్డి సీనియర్ నాయకులు శ్రీనివాస్ కిష్టయ్య మల్లేష్ యాదవ్ రవీందర్ రవీందర్ బిక్షపతి శ్రీనివాస్ తిరుమల్ వార్డు సభ్యులు ప్రజాప్రతినిధులు, రైతులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం

### 11వ వార్డు కౌన్సిలర్ పూదరి వరప్రసాద్ గౌడ్



**హుస్నాబాద్, టౌన్: (పీపుల్స్ డైరీ ) ఆగస్ట్ 25 :** పరిసరాల పరిశుభ్రత తోనే వ్యాధులు దూరం అవుతాయని హుస్నాబాద్ మున్సిపల్ 11వ వార్డు కౌన్సిలర్ పూదరి వరప్రసాద్ గౌడ్ అన్నారు. మంగళవారం హుస్నాబాద్ పట్టణంలోని 11వ వార్డు సిపిఎస్ పాఠశాలలో వార్డు కౌన్సిలర్ పూదరి వరప్రసాద్ ఆధ్వర్యంలో సఫాయి అప్నా, బీమారీ భగావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ వరప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు, నిల్వ ఉన్న నీటిని ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు. పాత టైర్లు, కుండలు, రంజాన్లు తదితర వాటిలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. చేతులను పరిశుభ్రంగా కడుక్కోవడం ద్వారా డయేరియా, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. పాఠశాల పరిసరాల్లో రైన్‌వాటర్ హార్వెస్టింగ్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలని, తడి-పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛతను పాటించి ఆరోగ్యకరమైన వాతావరణం కోసం సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి, పాఠశాల అధ్యాపకులు, మున్సిపల్ ఎస్ఐ బాల ఎల్లం, జవాన్ ప్రభాకర్‌తో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్కూల్ బస్సు ఢీ..యువకుడికి తీవ్ర గాయాలు



**మేడ్చల్ ఆగస్టు 25(పీపుల్స్ డైరీ):** జాతీయ రహదారి 44పై లోటస్ వెంచర్ సమీపంలో మంగళవారం మధ్యాహ్నం 3.30 గంటల ప్రాంతంలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రాంగ్‌రూట్‌లో వస్తున్న జీవికె ఇంటర్నేషనల్ స్కూల్‌కు చెందిన బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. ప్రమాదంలో ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని సైదోనిగడ్డ తాండకు చెందిన నూనావత్ సాయి (23) తీవ్ర గాయాలపాలయ్యాడు. సాయి కిషన్ కుమారుడని, ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నట్లు సమాచారం. ప్రమాదం అనంతరం తీవ్రంగా గాయపడిన సాయిని వెంటనే మేడ్చల్‌లోని మెడినోవా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యులు చికిత్స కొనసాగిస్తున్నారు. జాతీయ రహదారిపై రాంగ్‌రూట్‌లో వాహనాలు ప్రయాణించడంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదానికి గల పూర్తి కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

# ఎల్లంపేట్‌లో ఘనంగా కంచుగంట మహేష్ జన్మదిన వేడుకలు

### శాలువాతో సన్మానించిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు



**మేడ్చల్ ఆగస్టు 25(పీపుల్స్ డైరీ):-** ఎల్లంపేట్ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి కంచుగంట మహేష్ జన్మదిన వేడుకలను బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మిత్రులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రిసార్ట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహేష్‌ను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో ఎల్లంపేట్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు ఎక్కల్ దేవి శ్రీశైలం యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు గౌరారం జగన్ గౌడ్ తో పాటు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మిత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు కంచుగంట మహేష్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

# ముంపులో మా ఊర్లు పోయాయి.. మా పేర్లు మాత్రం చెరిపేయొద్దు!

**గజ్వేల్ :** మల్లన్నసాగర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం తమ భూములు, ఇళ్లు, పుట్టిన ఊర్లను త్యాగం చేసి భూనిర్వాసితులుగా మారిన ప్రజల చారిత్రక గ్రామాల గుర్తింపును కాపాడాలని మల్లన్నసాగర్ భూనిర్వాసితుడు మన్యం సాయి తేజ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మల్లన్నసాగర్ ప్రాజెక్టు కారణంగా ముంపునకు గురైన 14 గ్రామాల ప్రజలు ప్రస్తుతం పునరావాస కాలనీల్లో జీవిస్తున్నారని తెలిపారు. అయితే ఇటీవల జారీ చేస్తున్న నూతన రేషన్ కార్డుల్లో తమ అసలైన గ్రామాల పేర్లను తొలగించి, వాటి స్థానంలో కేవలం 'ముత్రాజ్‌పల్లె' పేరును చూపిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తమ గ్రామాల పేర్లు కేవలం చిరునామాలు కావని, వాటితో తమ కుటుంబాల చరిత్ర, సంస్కృతి, పూర్వీకుల జ్ఞాపకాలు, సామాజిక గుర్తింపు ముడిపడి ఉన్నాయని మన్యం సాయి తేజ రెడ్డి పేర్కొన్నారు. అభివృద్ధి కోసం భూములను త్యాగం చేసిన భూనిర్వాసితుల నుంచి వారి మూల గ్రామాల గుర్తింపును కూడా దూరం చేయడం బాధాకరమన్నారు. రేషన్ కార్డులతో పాటు ఇతర అధికారిక రికార్డుల్లోనూ తమ అసలైన గ్రామాల వివరాలు స్పష్టంగా ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. నూతన రేషన్ కార్డుల్లో 'ముత్రాజ్‌పల్లె' పేరుకు బదులుగా సంబంధిత భూనిర్వాసితుల అసలైన గ్రామాల పేర్లను విడివిడిగా నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే జారీ చేసిన కార్డుల్లో తప్పులు ఉంటే వాటిని సరిచేసుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేక అవకాశం కల్పించాలని కోరారు. అలాగే ఆధార్, ఓటర్ ఐడీ తదితర అధికారిక పత్రాల్లోనూ సాధ్యమైన మేరకు మూల గ్రామాల గుర్తింపును నమోదు చేసేలా సంబంధిత శాఖలకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని ఆయన కోరారు. "మల్లన్నసాగర్ కోసం మా భూములు ఇచ్చాం.. మా ఇళ్లు వదిలాం.. మా పుట్టిన ఊర్లను త్యాగం చేశాం. కానీ మా గ్రామాల పేర్లను, మా చరిత్రను మాత్రం కోల్పోవాలనుకోవడం లేదు.

పీపుల్స్ డైరీ
వరంగల్
బుధవారం, 26 ఆగస్టు 2026
సంపుటి : 18, సంచిక : 164


# ప్రజా సమస్యలను సభ దృష్టికి తీసుకురండి

**ప్రజా సమస్యలపై రాజీ పడొద్దు : సర్వసభ్య సమావేశంలో సభ్యులు**



**చౌడేపల్లి ఆగస్టు 25 :** స్థానిక సంస్థల సర్వసభ్య సమావేశాల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు ఎలాంటి రాజీ లేకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలని సభ్యులు కోరారు.సమస్యల గుర్తింపు: గ్రామ, మండల లేదా జిల్లా స్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీరు, రోడ్లు, విద్యుత్ మరియు ఇతర మౌలిక వసతుల సమస్యలను సమావేశంలో లేవనెత్తుతారు.అధికారుల బాధ్యత: ప్రజాప్రతినిధులు సభ దృష్టికి తెచ్చిన ప్రతి అంశాన్ని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని సభ్యులు డిమాండ్ చేస్తారు. ప్రజా ప్రతినిధుల రాజమహేష్ లేదని అధికారులు సమస్యలపై అలసత్వం వద్దని పలువురు. సభ్యులు అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ భవనంలో సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ గాజుల రామ్మూర్తి .అధ్యక్షతన నిర్వహించారు. ఎంపీటీసీల పదవీకాలం నెలరోజుల్లో ముగియనున్నందున ప్రస్తుతం ఉన్న సభ్యులకు ఇదే ఆఖరి సమావేశం కావడంతో వారందరికీ మండల పరిషత్ తరపున ఎంపీడీవో లీల మాధవి ఘన వీడ్కోలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ సభ్యులను జడ్పిటిసిని దుశ్శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి నడింపల్లి దామోదర్ రాజు. ఎంపీపీ గాజులు రామ్మూర్తి. ఉపాధ్యక్షులు నరసింహ యాదవ్ .సుధాకర్ రెడ్డి.లు ప్రసంగిస్తూ తమ పదవీకాలం సమయంలో తిరిగిన అభివృద్ధిని వివరించారు. ప్రతి గ్రామానికి రోడ్లు భవనాలు పాఠశాలల యొక్క అభివృద్ధి అన్ని రంగాల్లోనూ అప్పటి మంత్రి పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించామని గుర్తు చేశారు.నంతరం ఆయా శాఖలకు చెందిన అధికారులు తమ పనితీరును సభలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంకా తహసిల్దార్ పార్వతి పుంగనూరు ఏఎంసీ చైర్మన్ సేమిపతి యాదవ్ సింగిల్ విండో చైర్మన్ హరి రాయల్. సాదిక్ భాషా. మండలంలోని అన్ని శాఖలకు చెందిన అధికారులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# బి.పి. మండల్ జయంతి సందర్భంగా ఘన నివాళులు



**కొమురం భీమ్ ఆసిఫాబాద్:** బీసీ రిజర్వేషన్ల పితామహుడు, సామాజిక న్యాయ సాధన కోసం జీవితాంతం కృషి చేసిన బి.పి. మండల్ జయంతి సందర్భంగా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో ఆయనకు ఘన నివాళులు అర్పించారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రూపునార్ రమేష్, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఆవిడపు ప్రణయ్ ఆధ్వర్యంలో బి.పి. మండల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రూపునార్ రమేష్, ఆవిడపు ప్రణయ్ మాట్లాడుతూ బి.పి. మండల్ చేసిన సేవలు భారతదేశ సామాజిక న్యాయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతుల స్థితిగతులను అధ్యయనం చేసి, వారి అభివృద్ధికి అవసరమైన చర్యలను సూచించేందుకు ఏర్పాటైన మండల్ కమిషన్ ద్వారా బీసీల సమస్యలను దేశవ్యాప్తంగా చర్చకు తీసుకువచ్చిన గొప్ప వ్యక్తి బి.పి. మండల్ అని పేర్కొన్నారు.మండల్ కమిషన్ వెనుకబడిన తరగతుల సామాజిక, విద్యా, ఆర్థిక పరిస్థితులను సమగ్రంగా అధ్యయనం చేసి వారి అభ్యున్నతికి పలు కీలక సిఫార్సులు చేసిందన్నారు.

# మిలాద్-ఉన్-నబీకి పటిష్ట భద్రతా ఏర్పాట్లు

**విద్వేష ప్రసంగాలు చేస్తే కఠిన చర్యలు తప్పవు: ఎస్పీ నితికా పంత్**



**కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా, ఆగస్టు 25:** మిలాద్-ఉన్-నబీ పండుగను జిల్లాలో శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ నితికా పంత్ తెలిపారు. మసీదులు, ప్రార్థనా మందిరాలు, ప్రధాన కూడళ్లు, సున్నిత ప్రాంతా లతో పాటు ఊరేగింపులు, ర్యాలీలు జరిగే ప్రాంతాల్లో పరిస్థితులకు అనుగుణంగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. కాగజ్‌నగర్ పట్టణంలో సుమారు 250 మంది, ఆసిఫాబాద్ పట్టణంలో 70 మంది, కెరమెరి మండల కేంద్రంలో 50 మంది పోలీస్ సిబ్బందితో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. అవసరమైన ప్రాంతాల్లో పెట్రోలింగ్, మొబైల్ పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించనున్నట్లు పేర్కొన్నారు. ఊరేగింపులు, ర్యాలీల్లో విద్వేషపూరిత ప్రసంగాలు చేయడం, మత విద్వేషాలను రెచ్చగొట్టడం, ఇతర మతాల మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరించడం లేదా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ప్రజలు, ముఖ్యంగా యువత సంయమనం పాటిస్తూ పోలీసుల సూచనలు, నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు.సోషల్ మీడియాపై ప్రత్యేక నిఘా పండుగ సందర్భంగా సోషల్ మీడియాలో వదంతులు, తప్పుడు సమాచారం, విద్వేషపూరిత పోస్టులు, అభ్యంతరకరమైన వీడియోలు, ఫొటోలు, సందేశాలను ప్రచారం చేయవద్దని ఎస్పీ సూచించారు. ఇతరుల నుంచి వచ్చిన అనుమానాస్పద సమాచారాన్ని ఫార్వర్డ్ చేయకుండా వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే పోస్టులు, సందేశాలు, కంటెంట్‌పై పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా కొనసాగిస్తుందని తెలిపారు. మత పెద్దలు, ప్రజాప్రతినిధులు సహకరించాలి మిలాద్-ఉన్-నబీ పండుగను ప్రశాంతంగా నిర్వహించేందుకు మత పెద్దలు, ప్రజాప్రతినిధులు, మిలాద్ కమిటీ సభ్యులు, యువత, ప్రజలు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని ఎస్పీ నితికా పంత్ కోరారు. సోదరభావం, శాంతి, సామరస్యాన్ని కాపాడుతూ పండుగను ఆనందంగా జరుపుకోవాలని, ఇతర మతాల మనోభావాలను గౌరవించాలని సూచించారు.

# సర్వాయి పేట పోరాటాల దిక్సూచి కోట మరమత్తులు చేసి పునఃనిర్మిస్తాం

- సర్వాయి పేట అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం..
- త్వరలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ టూరిజం ప్రాజెక్ట్ ప్రారంభానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని తీసుకొస్తాం.
- గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డా., బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ
- సర్వాయి పేటలో ప్రజాపాలన సంక్షేమం, అభివృద్ధిపై సమీక్ష లో మంత్రి పొన్నం ప్రభాకర్



**సైదాపూర్ ఆగస్టు 25 ( పీపుల్స్ డైరీ) :** కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం సైదాపూర్ మండలం సర్వాయి పేటలో పల్లె పల్లెకు పొన్నం అన్న - పల్లె పల్లెలో ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్ సైదాపూర్ మండలం సర్వాయి పేట గ్రామంలో పల్లె పల్లెకు పొన్నం అన్న - పల్లె పల్లెలో ప్రజాపాలన కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులను సమీక్షించడంతో పాటు ప్రజల నుంచి సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. కార్యక్రమంలో భాగంగా గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పశువైద్య శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్ పశువులకు గర్భకోశ వ్యాధుల నివారణకు మందులు వేశారు. ఏర్వాల జ్యోతి నూతన ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభించారు.

## సంక్షేమ పథకాలతో ప్రజలకు లబ్ధి

సర్వాయి పేట గ్రామంలో 8 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా అవి పూర్తయ్యాయని మంత్రి తెలిపారు. రెండవ విడతలో మరిన్ని ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కానున్నాయని చెప్పారు.గృహజ్యోతి పథకం కింద 39 కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడంతో రూ.2.26 లక్షల మేర లబ్ధి చేకూరింది. మహాలక్ష్మీ గ్యాస్ సబ్సిడీ కింద 189 కుటుంబాలకు రూ.55,568 విడుదలయ్యాయి. గ్రామంలో 116 పెన్షన్లు ఉన్నాయి. 274 మంది రైతులకు రూ.21.85 కోట్ల రైతు రుణమాఫీ జరిగింది. 530 మంది రైతులకు రూ.2.11 కోట్ల రైతు భరోసా అందింది. రైతు బీమా కింద రెండు కుటుంబాలకు రూ.10 లక్షలు విడుదలయ్యాయి. కొత్తగా 49 రేషన్ కార్డులు పంపిణీ చేయగా, గ్రామంలో ఉన్న 376 రేషన్ కార్డులకు సన్న బియ్యం పంపిణీ జరుగుతోంది. 60 కళ్యాణలక్ష్మి చెక్కులు మంజూరు కాగా, భూభారతి కింద 1,742 దరఖాస్తులు నమోదయ్యాయి. జిల్లా పరిషత్ రోడ్డు నుంచి సర్వాయి పేట -- వెంకటేశ్వరపల్లి మీదుగా రహదారి అభివృద్ధికి రూ.11.25 కోట్లు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. సర్వాయి పేటలో రూ.55 లక్షలతో అంతర్గత రోడ్ల పనులు పూర్తి చేశారు. నల్లాల బావి మరమ్మతులకు రూ.3.5 లక్షలు, ఎస్సీ కాలనీలో రోడ్లకు రూ.5 లక్షలు, అంగన్వాడీ భవనానికి రూ.11 లక్షలు, ఓపెన్ జిమ్‌కు రూ.5 లక్షలు, పాఠశాల కాంపౌండ్ వాల్‌కు రూ.10 లక్షలు మంజూరు చేశారు. రూ.10 లక్షలతో సర్వాయి పేట గ్రామానికి బీటీ రోడ్డు నిర్మాణం పూర్తయింది. సోమారం గ్రామం నుంచి ఈరగోని శ్రీనివాస్ ఇంటి వరకు రోడ్డు పనులు కూడా పూర్తయ్యాయి.సర్వాయి పాపన్న చరిత్రను ప్రపంచానికి చాటేలా టూరిజం అభివృద్ధి బహుజనుల పోరాట నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రతో ముడిపడిన సర్వాయి పేట గ్రామాన్ని గుర్తించి రూ.4.5 కోట్లతో పాపన్న టూరిజం ప్రాజెక్టును అభివృద్ధి చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. "సర్వాయి పాపన్న గౌడ్ చరిత్ర గల ఈ గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తాం. కోట మరమ్మతుల పనులు పూర్తి చేస్తాం. సర్వాయి పేటలో టూరిజం అభివృద్ధి చేస్తాం. త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా గ్రామంలో టూరిజం ప్రాజెక్టును ప్రారంభిస్తాం" అని మంత్రి అన్నారు. రోడ్ల అభివృద్ధి వల్ల ప్రస్తుతం ప్రయాణ సమయం గణనీయంగా తగ్గిందని, గతంలో బస్సు సౌకర్యం లేని సర్వాయి పేటకు ఇప్పుడు బస్సులు వస్తున్నాయని మంత్రి తెలిపారు. మధ్యాహ్నం వేళ కూడా బస్సు సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## ప్రజల సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తాం

గ్రామ సర్పంచ్ పోలు స్వరూప ప్రవీణ్ కుమార్ గ్రామ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. బతుకమ్మ కుంట ఏర్పాటు, శివాలయం మరమ్మతులు, ఓపెన్ జిమ్, వాటర్ ప్లాంట్, స్మశానవాటికకు రోడ్డు, బ్రిడ్జి తదితర సమస్యలను పరిష్కరించాలని కోరారు.మంత్రి మాట్లాడుతూ ప్రజల సమస్యలను తెలుసుకోవడం తన బాధ్యత అని, వాటి పరిష్కారానికి కృషి చేయడం తన కర్తవ్యమని తెలిపారు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని, ప్రజల సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని అన్నారు.

## ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి సంరక్షించాలి

పల్లె ప్రజల వద్దకే ప్రజాపాలనను తీసుకెళ్లాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని మంత్రి తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రజలకు సక్రమం గా అందుతున్నాయా, గ్రామంలో ఉన్న సమస్యలు ఏమిటి అనే అంశాలను ప్రజల నుంచే తెలుసుకుని పరిష్కరిస్తున్నామని చెప్పారు. పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు."ఒక మొక్క నాటడం సులభం. కానీ దానిని పెంచి పెద్ద చెట్టుగా మార్చడం మనందరి బాధ్యత. ప్రతి ఒక్కరూ జీవితంలో కనీసం ఒక మొక్క నాటి, కుటుంబ సభ్యుడిలా భావించి సంరక్షించాలి" అని పిలుపునిచ్చారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంచేలా చర్యలు తీసుకోవాలని, చెరువులు, కుంటలు, కాలువలను పరిరక్షించాలని సూచించారు. జలసిరి కింద ఇంటింటా ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని కోరారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున ఆరుతడి పంటల సాగును ప్రోత్సహించాలని, ఆయిల్‌పామ్ సాగును పెంచాలని రైతులకు సూచించారు. స్టీల్ బ్యాంక్‌ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ నెల 31వ తేదీ వరకు పెన్షన్ల దరఖాస్తు ప్రక్రియ కొనసాగుతుందని, అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తున్న ప్రజాపాలన ప్రభుత్వం సర్వాయి పేటలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం సంతోషంగా ఉందని మంత్రి అన్నారు."అంబేద్కర్ గారి మాదిరిగా ప్రతి ఒక్కరూ బాగా చదువుకోవాలి. ఉన్నత విద్యను అభ్యసించినప్పుడే సమాజంలో గౌరవం, అవకాశాలు పెరుగుతాయి. అంబేద్కర్ ఆశయాలను ప్రజాపాలన ప్రభుత్వం కొనసాగిస్తోంది" అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

## విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన

రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. కరీంనగర్, హనుమకొండ, సిద్దిపేట జిల్లాల డీఈవోల ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రత్యక్షంగా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారని చెప్పారు.రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని కాపాడిన వారికి రహవీర్ అవార్డు కింద రూ.25 వేల ప్రోత్సాహకం అందిస్తున్నామని, ప్రమాదానికి గురైన వ్యక్తికి రూ.1.5 లక్షల వరకు చికిత్స ఖర్చులు అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.నవంబర్ 14లోపు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని మంత్రి సూచించారు. రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నివారించి జీరో డెత్ లక్ష్యాన్ని సాధించడమే తమ లక్ష్యమని అన్నారు.రవాణా శాఖ డీటీసీ రవీందర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కరీంనగర్, సిద్దిపేట, హనుమకొండ జిల్లాల్లో డీఈవోల ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రత్యక్షంగా అవగాహన కల్పించినట్లు చెప్పారు. రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నివారించి జీరో డెత్ సాధించాలన్నది మంత్రి పొన్నం ప్రభాకర్ లక్ష్యమని పేర్కొన్నారు.కార్యక్రమంలో సర్పంచ్ పోలు స్వరూప ప్రవీణ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్ డిపి డిపిఓ శ్రీధర్ సి ఓ రమేష్ ఆర్డిఓ జ్వాలకుమారి ఎమ్మార్వో శ్రీనివాస్ ఎంపీడీవో యాదగిరి నాయక్, జిల్లా, మండల అధికారులు, వార్డు సభ్యులు గ్రామ ప్రజలు, రైతులు, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలుపై సమీక్షించిన మంత్రి పొన్నం

- గొల్లగూడెంలో ప్రజా పాలనకు విశేష స్పందన
- అర్హులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ
- నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మహిళల డిమాండ్




**సైదాపూర్ ఆగస్టు 25 (పీపుల్స్ డైరీ) :** కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం సైదాపూర్ మండలం గొల్లగూడెం గ్రామంలో "పల్లె పల్లెకు పొన్నం అన్న - పల్లె పల్లెలో ప్రజా పాలన" కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. గ్రామంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. గ్రామ సమస్యలపై వ్యక్తిగత సమస్యలపై వినతి పత్రాలు స్వీకరించి అధికారులతో మాట్లాడి సమస్యా పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు.

## ప్రజా ప్రభుత్వంలో గొల్లగూడెం గ్రామ ప్రగతి

ప్రజా ప్రభుత్వ హయాంలో గొల్లగూడెం గ్రామంలో 8 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, అవి పూర్తయ్యాయి. త్వరలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రక్రియ కొనసాగనుంది.గృహజ్యోతి పథకం కింద 55 కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తూ రూ.3.32 లక్షల మేర లబ్ధి చేకూరింది. మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ కింద రూ.1.30 లక్షలు విడుదలయ్యాయి. 20 మహిళా సంఘాల గ్రూపులకు రూ.3.09 లక్షల వడ్డీలేని రుణాలు మంజూరు చేశారు. 128 మంది రైతులకు రూ.86.61 లక్షల రైతు రుణమాఫీ జరిగింది. 292 మంది రైతులకు రూ.1.62 కోట్ల రైతుభరోసా విడుదలైంది. 7 మంది రైతులకు రైతుబీమా కింద రూ.35 లక్షలు అందాయి. గ్రామంలో కొత్తగా 35 రేషన్ కార్డులు పంపిణీ చేశారు. మొత్తం 369 రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ జరుగుతోంది. 36 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులు మంజూరయ్యాయి. భూభారతి కింద 1,742 దరఖాస్తులు అందాయి. 7 మంది రైతులకు సన్నవడ్ల బోనస్ కింద రూ.1.20 లక్షలు విడుదలయ్యాయి.

## గ్రామ సమస్యల పరిష్కారానికి హామీ

గ్రామ సర్పంచ్ బత్తుల మౌనిక సంపత్ గ్రామంలోని సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. గ్రామంలో సీసీ రోడ్ల కోసం ఇప్పటికే రూ.10 లక్షలు మంజూరయ్యాయని, మరిన్ని అంతర్గత సీసీ రోడ్లు మంజూరు చేయాలని కోరారు. గ్రామ పంచాయతీ భవనం నిర్మాణానికి స్థల సమస్యను పరిష్కరించిన వెంటనే భవనాన్ని మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. తాగునీటి సమస్య పరిష్కారం, అంగన్వాడీ భవనం పూర్తి, వాటర్ ప్లాంట్, సెంట్రల్ లైటింగ్, గ్రామ పంచాయతీకి ట్రాక్టర్, ట్రాలీ వంటి అవసరాలను కూడా పరిశీలిస్తామని తెలిపారు.

## గ్రామాభివృద్ధికి ప్రభుత్వం అండగా ఉంటుంది

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. గ్రామంలో మరిన్ని అంతర్గత సీసీ రోడ్లు మంజూరు చేస్తామని, వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. గ్రామానికి స్టీల్ బ్యాంక్ ఏర్పాటు చేస్తున్నామని, ప్రజలు దాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.జలసిరి కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని మంత్రి కోరారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు ఆరుతడి పంటల వైపు దృష్టి సారించాలని, ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహించాలని సూచించారు. ఆయిల్‌పామ్ సాగుకు ప్రభుత్వం అవసరమైన సహకారం అందిస్తుందని తెలిపారు. 14--15 సంవత్సరాల బాలికలకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని, గ్రామాల్లో ప్రతి ఒక్కరూ వైద్య పరీక్షలు చేయించుకోవాలని మంత్రి సూచించారు. స్టీల్ బ్యాంక్‌ను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు.ఈ నెల 31వ తేదీ వరకు పెన్షన్ల దరఖాస్తుల ప్రక్రియ కొనసాగుతుందని మంత్రి తెలిపారు. వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, బోదకాలు, తలసేమియా, హెచ్ఐవీ బాధితులు తదితర అర్హులు పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## ప్రతి ఒక్కరూ మొక్క నాటి సంరక్షించాలి

వన మహోత్సవంలో భాగంగా ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. మొక్క నాటడం మాత్రమే కాకుండా, అది పెరిగే వరకు సంరక్షించే బాధ్యత కూడా ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు. గ్రామంలో ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి అధికారులు ఉప సర్పంచ్ కుమార్ అధ్యక్షతన, గ్రామ సర్పంచ్ బత్తుల మౌనిక సంపత్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్ ఆర్డిఓ జ్వాలకుమారి సీఈవో రమేష్ డిపిఓ శ్రీధర్ సింగిల్ విండో అధ్యక్షులు కొత్త తిరుపతిరెడ్డి సీనియర్ నాయకులు శ్రీనివాస్ మండల్ పార్టీ అధ్యక్షులు చాడ కొండల్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కిష్టయ్య మాజీ ఎంపీటీసీ కొమురయ్య వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు సింగిల్ విండో డైరెక్టర్లు యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు, రైతులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

## వన మహోత్సవంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే రేవూరి



**ఆత్మకూర్, ఆగస్టు 25(పీపుల్స్ డైరీ) :** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆత్మకూర్ మండలం గూడెప్పాడ్ గ్రామంలో వన మహోత్సవంలో భాగంగా మంగళవారం ఎమ్మెల్యే మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందన్నారు. గ్రామాలు, పట్టణాలు అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. మొక్కలు నాటడంతోనే బాధ్యత పూర్తికాదని, వాటి సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. అడవులు, పచ్చదనం తగ్గిపోవడం వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వాతావరణ సమతుల్యత కొనసాగాలన్నా, సకాలంలో వర్షాలు కురవాలన్నా పెద్దఎత్తున మొక్కలు నాటాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణం అందించాలంటే ప్రతి కుటుంబం మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో ఖాళీ ప్రదేశాలు, రహదారుల వెంట, ప్రభుత్వ కార్యాలయాల పరిసరాల్లో విరివిగా మొక్కలు నాటాలని అన్నారు. నాటిన మొక్కలకు క్రమం తప్పకుండా నీరు అందిస్తూ, పశువుల నుంచి రక్షించేందుకు రక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. మొక్కల సంరక్షణలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవంలో ప్రజలందరూ భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఒక్కో వ్యక్తి కనీసం ఒక మొక్క నాటి దాని సంరక్షణ బాధ్యత తీసుకుంటే పచ్చదనం మరింత పెరుగుతుందని అన్నారు. పర్యావరణ పరిరక్షణను సామాజిక బాధ్యతగా భావించి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ ఎంపీడీవో ఎం. శ్రీనివాసరెడ్డి, స్థానిక సర్పంచ్ పరికి రమేష్‌బాబు, ఏపీవో రాజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి సునీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలి!

## నాటిన ప్రతీ మొక్కను సంరక్షించాలి - అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ

**మట్టెవాడ, ఆగస్టు 25 (పీపుల్స్ డైరీ):** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపు, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడంలో భాగస్వాములు కావాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ పిలుపునిచ్చారు. మంగళవారం వరంగల్ జిల్లా ఖిలావరంగల్ పరిధిలోని రంగశాయిపేట ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ప్రత్యేక వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సురేఖ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కొండా సురేఖ మాట్లాడుతూ వర్షాలు సకాలంలో రాకపోవడంతో వన మహోత్సవం 100 శాతం పూర్తి చేయలేక పోయామన్నారు. ఈరోజు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో మొక్కలు నాటుతున్నామని, నాటిన ప్రతి మొక్కను కాపాడాలని కోరారు. పుట్టినరోజు లేక ఇతర శుభకార్యాలకు ప్రతి ఒక్కరు వారి పేరుపై మొక్కలు నాటాలనీ సూచించారు. మొక్కలు నాటడం ఛాలెంజ్‌గా తీసుకొని ప్రతి విద్యార్థి మరొకరితో మొక్క నాటించి నాటి ప్రతి మొక్కను సంరక్షించాలని మంత్రి పిలుపునిచ్చారు. విద్యార్థులకు సీడ్ బాల్ తయారి నేర్పించాలని ఉపాధ్యాయులకు మంత్రి తెలిపారు. అనంతరం వన మహోత్సవంలో భాగంగా విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం, భవిష్యత్ తరాలకు ప్రకృతి సంపదను కాపాడాల్సిన అవసరాన్ని తెలుపుతూ నిర్వహించిన ప్రదర్శనలను మంత్రి సురేఖ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద, స్థానిక ప్రజా ప్రతినిధులు, అటవీ శాఖ అధికారులు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ల అధ్యక్షులు, పలు ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







## దోమల నివారణ యంత్రం బహుకరణ

**ఆత్మకూరు, ఆగస్టు 25(పీపుల్స్ డైరీ) :** మహాత్మ జ్యోతి బా పూలే పెద్దాపూర్ బాలికల పాఠశాలకు దోమల బెడద నివారణ కోసం ఆత్మకూరు మండల ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి ఉచితంగా దోమల ఫాగింగ్ యంత్రాన్ని బహూకరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ అనితకు ఉపాధ్యాయులు, శానిటేషన్ సిబ్బంది సమక్షంలో యంత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యంత్రాన్ని ఎలా వినియోగించాలో టెక్నీషియన్, శానిటేషన్ సిబ్బందికి శ్రీనివాస్ రెడ్డి సూచనలు అందించారు. అనంతరం యంత్రంతో ఫాగింగ్ నిర్వహించి ట్రయల్ చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ అనిత మాట్లాడుతూ.. దోమల ఫాగింగ్ యంత్రం అందుబాటులోకి రావడంతో విద్యార్థులకు దోమల బెడద తగ్గుతుందని తెలిపారు. ప్రతి 15 రోజులకు ఒకసారి పాఠశాల ఆవరణలో ఫాగింగ్ నిర్వహిస్తామని చెప్పారు. యంత్రాన్ని అందించిన ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డికి ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, శానిటేషన్ సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

# పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యానికి తావులేదు!

## ప్రతిరోజు చెత్త సేకరణ, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి - జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి.వెంకన్న



**మట్టెవాడ, ఆగస్టు 25 (పీపుల్స్ డైరీ):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత పటిష్టంగా చేపట్టాలని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి.వెంకన్న అధికారులను ఆదేశించారు. మంగళవారం నగరంలోని పలు డివిజన్లలో ఆకస్మికంగా పర్యటించి చెత్త సేకరణ, పారిశుద్ధ్య నిర్వహణ తీరును పరిశీలించారు. మోడల్ డివిజన్ గా ఎంపిక చేసిన 13వ డివిజన్ శ్రీనివాస కాలనీ, నవయుగ కాలనీలలో పర్యటించిన కమిషనర్ ఇంటింటి చెత్త సేకరణ, తడి--పొడి, హానికరమైన చెత్తను వేర్వేరుగా సేకరిస్తున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక గృహిణులు, ప్రజలతో నేరుగా మాట్లాడి చెత్త సేకరణ ఆటో ప్రతిరోజూ వస్తుందా?, సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహిస్తున్నారా? అని అడిగి తెలుసుకున్నారు. చెత్త సేకరణపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. అదే కాలనీలో నిర్మాణ వ్యర్థాలను డ్రైనేజీలో పడవేసిన విషయం కమిషనర్ దృష్టికి రావడంతో సంబంధిత వ్యక్తులను గుర్తించి నిబంధనల మేరకు జరిమాన విధించాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ వ్యర్థాలను డ్రైనేజీల్లో వేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం చిన్న వడ్డేపల్లి చెరువు ప్రాంతంలో వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన కమిషనర్ నిమజ్జనానికి ముందే ప్రాంతంలో ఎక్కడైనా చెత్త పేరుకుపోయి ఉంటే వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. వినాయక చవితి సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పాత కరవాణి ప్రాంతం మొత్తం పరిశుభ్రంగా, నీట్‌గా ఉండేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. తదుపరి రంగశాయిపేట డిగ్రీ కళాశాలను సందర్శించిన కమిషనర్ వన మహోత్సవ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ పాల్గొనుచున్న నేపథ్యంలో పారిశుద్ధ్యం, పరిసరాల పరిశుభ్రత, ఇతర అవసరమైన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేసి సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో శానిటరీ సూపర్‌వైజర్ గోపాల్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రశాంతి, ఎంహెచ్‌ఓ డాక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లారెడ్డి మరణం రైతాంగానికి తీరని లోటు

### తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి గఫూర్ పాషా



**నూగూరు వెంకటాపురం, ఆగస్టు 25(పీపుల్స్ డైరీ) :** రైతు ఉద్యమ నేత కామ్రేడ్ సారంపల్లి మల్లారెడ్డి మరణం రైతాంగానికి తీరని లోటని తెలంగాణ రైతు సంఘం ములుగు జిల్లా అధ్యక్షుడు ఎండిగఫూర్ పాషా అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో మల్లారెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఉమ్మడి వరంగల్ జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతల్లో మల్లారెడ్డి ఒకరని అన్నారు. సోమవారం హైదరాబాద్ నిమ్స్ లో చికిత్స పొందుతూ ఆయన తుదిశ్వాస విడవడం యావత్ రైతాంగానికి, కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని చెప్పుకొచ్చారు. భూమి హక్కు, సాగునీటి హక్కు, రుణమాఫీ, విత్తనాల కొరత, గిట్టుబాటు ధర వంటి అనేక రైతు సమస్యలపై అలుపెరగని పోరాటం చేసిన వ్యక్తిగా కొనియాడారు. ఏఐకేఎస్ జాతీయ ఉపాధ్యక్షులుగా, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులుగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మల్లారెడ్డి మరణానికి సంతాపం తెలపడం గొప్పతనానికి నిదర్శనమని అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ రైతాంగ సమస్యలపై పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చిట్టెం ఆదినారాయణ, మండల కార్యదర్శి కంటెం సత్యం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కుమ్మరి శ్రీను, కార్యకర్తలు, నాయకులు జొన్నల నాగేశ్వరరావు, అంతటి కుమార్, బోట సాంబు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఓరియెంటేషన్ కార్యక్రమాలు విద్యార్థుల అభివృద్ధికి బాటలు : డాక్టర్ అనితా రెడ్డి

**మట్టెవాడ, ఆగస్టు 25 (పీపుల్స్ డైరీ) :** లైఫ్ స్కిల్స్, ఆంటీ రాగింగ్, హ్యూమన్ ట్రాఫికింగ్, సైబర్ క్రైమ్స్ బారిన పడకుండా విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎల్.బి డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ అరుణ ఆధ్వర్యంలో ఓరియెంటేషన్ ఫర్ ఫ్రెషర్స్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మోటివేషనల్ స్పీకర్, కేయూ పాలకమండలి సభ్యురాలు డాక్టర్ అనితా రెడ్డి విచ్చేసి ఒరియెంటేషన్ క్లాస్ తీసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అనితారెడ్డి మాట్లాడుతూ ఇండక్షన్ ప్రోగ్రామ్ పిల్లలలో భయం పోగొట్టి స్నేహపూర్వక వాతావరణం, భద్రత, భరోసా నిస్తుందని, ఓరియెంటేషన్ కార్యక్రమాలు విద్యార్థుల అభివృద్ధికి బాటలుగా నిలుస్తాయని, విద్యార్థి దశలో ఏదైనా సమస్య బారినపడితే ఎలా ఎదుర్కోవాలో, ఎలా ధైర్యంగా ఉండాలో తెలుస్తుందని అన్నారు. విద్య విలువ, జీవితం విలువ తెలుసుకొని ఒక లక్ష్యం పెట్టుకొని చదివి దానిని ఉపాధి అవకాశాలు రావడానికి నిచ్చెనగా చదివిన చదవు ఎలా వినియోగించుకోవాలో ఉదాహరణలతో సైతం పిల్లలకు అనితారెడ్డి వివరించడమే కాక పిల్లలతో ఇంటరాక్షన్ సెషన్ లో సలహాలు, సూచనలు ఇచ్చి పిల్లలకు అర్థం అయ్యేలా దిశానిర్దేశం చేస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం కళాశాల విద్యార్థులకు మంచి విలువలతో కూడిన విద్య, మంచి నడవడికకు ఉపయోగపడే కార్యక్రమం అన్నారు. ఏదైనా వేధింపులకు, ఇబ్బందులకు గురైనప్పుడు సైలెంట్ గా ఉండకుండా ధైర్యంగా సమాధానం చెప్పి ఎదుర్కొనే స్థాయికి చేరాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అరుణ, ప్రొఫెసర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## ఉచిత ఛాతీ రోగుల వైద్య శిబిరం ఎంతో ఉపయోగకరం : డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ



**హనుమకొండ, ఆగస్టు 25 (పీపుల్స్ డైరీ) :** ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు హనుమకొండలోని అరవై డివిజన్ ప్రభుత్వ ఆసుపత్రిలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న ఉచిత ఛాతీ పరీక్షల వైద్య శిబిరాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, డివిజన్ అధ్యక్షులు నవీన్‌తో కలిసి సందర్శించారు. ఈసందర్భంగా డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ రామకృష్ణ చారిటబుల్ ట్రస్టు ద్వారా కూడా అవసరముంటే క్యాంపుల ద్వారా స్పెషాలిటీ వైద్యుల సేవలను కూడా అందిస్తామన్నారు. ఈ శిబిరంలో డిజిటల్ ఎక్స్‌రే ద్వారా ఛాతీ సంబంధిత వ్యాధులను గుర్తించి, రోగులకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు తగిన సలహాలు, సూచనలు అందిస్తున్నారు. వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉన్న రోగులను మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వ పెద్ద ఆసుపత్రులకు రెఫర్ చేస్తున్నారు. అరవై డివిజన్ ప్రజలకు, ముఖ్యంగా పేద, నిరుపేద ప్రజలకు ఈ ఉచిత వైద్య సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి సహకరిస్తున్న మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మాలిక, డీఎంహెచ్‌ఓ డాక్టర్ అప్పయ్యకు, వైద్య సిబ్బందికి డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్, కమల్, సాజిద్,స్వప్న, మీనా, ప్రసాద్ రాణి రాజు తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా అవగాహన




**మట్టెవాడ, ఆగస్టు 25 (పీపుల్స్ డైరీ):** 41వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా వరంగల్ ప్రాంతీయ నేత్ర వైద్యశాల ఆధ్వర్యంలో నేటి (మంగళవారం) నుండి రెండు వారాల పాటు నేత్ర దాన పక్షోత్సవాల కార్యక్రమం నిర్వహించనున్నట్టు వరంగల్ ప్రాంతీయ నేత్ర వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ రవిశేఖర్ వెల్లడించారు. నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని వైద్యశాల డాక్టర్లు, సిబ్బంది ఆధ్వర్యంలో సెప్టెంబర్ 8వ తేదీ వరకు ఈ కార్యక్రమం జరుగుతుందని, "నేత్రదానం మహాదానం" మనిషి మరణించాక రెండు కండ్లు పూడ్చకుండా, కాల్చకుండా దానం చేస్తే మరో ఇద్దరికి చూపునిచ్చిన వారమవుతామని డాక్టర్ రవిశేఖర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హరిదేవ్, డాక్టర్ చంద్రభాను, వైద్యులు, విద్యార్థులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# అంతర్గత కుమ్ములాటలతో ప్రజా సమస్యలు గాలికి...

## సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు




**మట్టెవాడ, ఆగస్టు 25 (పీపుల్స్ డైరీ):** ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమించాల్సిన అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు పరస్పర విమర్శలు, అంతర్గత కుమ్ములాటలకే పరిమితమవడం దురదృష్టకరమని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం సిపిఐ వరంగల్ జిల్లా కౌన్సిల్ సమావేశం దిడ్డి పార్థసారథి అధ్యక్షతన వరంగల్ శివనగర్ లోని తమ్మెరభవన్ లో జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలు ఎన్నో సమస్యలతో సతమతమవుతుంటే, నాయకులు మాత్రం వరంగల్ జిల్లా అభివృద్ధిని విస్మరించి, వ్యక్తిగత ప్రయోజనాలు, కుర్చీలాటల కోసం పాకులాడుతున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలు రోజురోజుకూ పేరుకుపోతున్నాయని వాటిని పట్టించుకునే నాథుడే కరువయ్యారని విమర్శించారు. నిరుద్యోగం, రైతుల సమస్యలు, తాగునీరు, మౌలిక వసతుల కొరత వంటి తీవ్రమైన ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాల్సింది పోయి, నాయకులు గ్రూపు రాజకీయాలతో కాలం వెళ్లదీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.? ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తే ప్రజలే తగిన సమయంలో తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. తక్షణమే నాయకులు తమ అంతర్గత విభేదాలను పక్కన పెట్టి, ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడాలని డిమాండ్ చేశారు. లేనియెడల సిపిఐ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి పెద్దఎత్తున ఉద్యమాలు చేపడతామని తక్కళ్లపల్లి హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి షేక్ భాషామియా, రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, మేకల రవి, వల్లి ఉల్లా ఖాద్రి, జిల్లా సహాయ కార్యదర్శులు పనాస ప్రసాద్, దండు లక్ష్మణ్, కార్యవర్గ సభ్యులు గుండె బద్రి, గన్నారపు రమేష్, సంగి ఏలేందర్, కందిక చేన్నకేశవులు, బుస్స రవీందర్, అక్కపల్లి రమేష్, వీరగోని శంకరయ్య, నాయకులు తాళ్ళపల్లి రహేలా, ల్యాదల్ల శరత్, మునీశ్వరుడు, ఓర్సు రాజు, చింతకింది కుమారస్వామి, తాళ్ళపల్లి జాన్ పాల్, సుధీర్, పరికిరాల రమేష్, జన్ను రవి, దామర కృష్ణ, ఆరెల్లి రవి తదితరులు పాల్గొన్నారు.



## ఎస్టియు టిఎస్ కరపత్రం ఆవిష్కరణ

**చిట్యాల, ఆగస్టు 25 (పీపుల్స్ డైరీ) :** స్టేట్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ ఆవిర్భవించి 80 వసంతాలు పూర్తయిన సందర్భంగా వచ్చేనెల 27న హైదరాబాద్‌లో జరిగే ఉత్సవాలకు ఉపాధ్యాయులందరూ హాజరుకావాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు కుర్రె ప్రవీణ్ కోరారు. నిజాం కాలంలో ఏర్పడి సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్లో శాశ్వత సభ్య సంఘం కలిగిన అనేక ఉపాధ్యాయ సంఘాలకు మాతృ సంఘమైన తొలి పిఆర్‌సిని సాధించిన సంఘంగా ఎస్టియు టిఎస్ ప్రసిద్ధి చెందింది. ఉపాధ్యాయ హక్కుల గురించి నిరంతరం పోరాట సంఘంగా గుర్తింపు పొందింది అని ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అందరూ సెప్టెంబర్ 27 న జరిగే ఈ ఉత్సవంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాన్ని చిట్యాల మండలంలోని జెడ్పిహెచ్‌ఎస్ నైన్ పాకలో మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా నాయకురాలు మంద నీలిమారెడ్డి మండల నాయకుడు దాసరపు రాజయ్య మంగళంపల్లి చిరంజీవి వీరన్న బొమ్మ రాజమౌళి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



**నర్సంపేట, ఆగస్టు 25 (పీపుల్స్ డైరీ) :** తొలి బహుజన యోధుడు, గోల్కొండ కోటపై జెండా ఎగరవేసిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 వ జయంతి వేడుకలను నర్సంపేట పట్టణంలోని పాపన్న గౌడ్ విగ్రహం వద్ద వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహం కమిటీ అధ్యక్షులు సోల్తి సారయ్య గౌడ్ తో పాటు కమిటీ సభ్యులు పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సారయ్య గౌడ్ మాట్లాడుతూ 15వేల మంది బహుజన సైన్యంతో నాటి పాలకులపై ఎదురొడ్డి గోల్కొండ ఖిలాను ఏలిన ఘనత సర్దార్ సర్వాయి పాపన్నకే దక్కిందని పేర్కొన్నారు. విగ్రహం కమిటీ ప్రధాన కార్యదర్శి, గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయస్ఫూర్తితో గౌడుల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో విగ్రహం కమిటీ కోశాధికారి ఊడ్గుల శ్రీనివాస్ గౌడ్, మాచర్ల ఐలుమల్లు గౌడ్, నర్సంపేట పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు,కమిటీ సభ్యులు కోల వెంకటేశ్వర్లు గౌడ్, కొయ్యేడి కొమురయ్య గౌడ్, గిరాగాని చంద్రమౌళి గౌడ్, మద్దెల శ్రీనివాస్ గౌడ్, నాతి సదానందం గౌడ్, గిరాగాని కిరణ్ గౌడ్, మొలగాని సురేష్ గౌడ్, తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, మద్దెల రవి గౌడ్, నాగేలి ప్రమోద్ గౌడ్, వేముల కృష్ణ గౌడ్, చుక్క కనుకయ్య గౌడ్, తాళ్లపెల్లి చంద్రమౌళి గౌడ్, గండు స్వామి గౌడ్, మోకు దెబ్బ సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ కందుల శ్రీనివాస్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు గొపగాని వెంకటేశ్వర్లు గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాచర్ల దేవేందర్ గౌడ్, దుడ్డే కుమారస్వామి గౌడ్, పోశాల సతీష్ గౌడ్, మచ్చిక రాజు గౌడ్, సోల్తి సాంబయ్య గౌడ్, సోల్తి సునీల్ గౌడ్, సొల్తి మధు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసిన సర్పంచ్



**దుగ్గొండి, ఆగస్టు 25 (పీపుల్స్ డైరీ) :** దుగ్గొండి మండలం,మగ్రిపల్లి,మహ్మదాపురం గ్రామంలో గల రేషన్ కార్డుదారులకు మంగళవారం రోజు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్లు డ్యాగం సుజాత సుధాకర్ గోగుల శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు.కార్డుల పంపిణీ అనంతరం రెండు గ్రామాల సర్పంచులు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం ప్రజాపాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడేరీతిలో ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో జీపిఓ సురేష్,మగ్రిపల్లి పంచాయతీ కార్యదర్శి స్పందన,ఉప సర్పంచ్ బోయిని రంజిత్,రేషన్ డీలర్ ముద్రబోయిన రమేష్,నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ డ్యాగం శివాజీ,వార్డు సభ్యులు,రేషన్ కార్డు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లపై నిరంతరం నిఘా ఉండాలి

### జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్



**చిట్యాల, ఆగస్టు 25 (పీపుల్స్ డైరీ) :** వార్షిక తనిఖీల్లో భాగంగా చిట్యాల పోలీస్ స్టేషన్‌ను మంగళవారం జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ సందర్శించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా చిట్యాల సర్కిల్ ఆఫీస్ మరియు పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ సందర్శించారు. పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న ఎస్పీ కి సిబ్బంది గౌరవ వందనం సమర్పించగా అనంతరం వన మహోత్సవంలో భాగంగా స్టేషన్ ప్రాంగణంలో మొక్క నాటారు. స్టేషన్ పరిశుభ్రత రికార్డుల నిర్వహణ సిబ్బంది విధి నిర్వహణతో పాటు పెండింగ్ కేసులు సీసీటీఎన్ఎస్ నమోదు బ్లూ కోల్ట్ వాహనాల స్పందన సీసీ కెమెరాల పనితీరును ఎస్పీ సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రౌడీ షీటర్లపై నిరంతరం నిఘా కొనసాగించాలని స్టేషన్ పరిధిలోని సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా పర్యవేక్షించాలని లోపాలు ఉన్న కెమెరాలను వెంటనే మరమ్మతు చేయించాలని అధికారులను ఆదేశించారు. రిసెప్షన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదును వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేసి దర్యాప్తు పురోగతిని ఎప్పటికప్పుడు నవీనీకరించాలని సూచించారు. రౌడీ షీటర్లపై నిరంతర నిఘా కొనసాగిస్తూ ప్రజలకు స్నేహపూర్వకంగా పారదర్శకంగా సేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు చిట్యాల సీఐ మల్లేష్ యాదవ్ ఎస్సై సతీష్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# మొక్కల పెంపకంతో పచ్చని భవిష్యత్తుకు బాటలు..

### కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు

**ములుగు ప్రతినిధి, ఆగస్టు 25(పీపుల్స్ డైరీ) :** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, పచ్చదనాన్ని పెంపొందించి పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు పాటుపడాలని, మొక్కల పెంపకంతో పచ్చని భవిష్యత్తుకు బాటలు వేయాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తెలిపారు. మంగళవారం వన మహోత్సవం సందర్భంగా గట్టమ్మ సమీపంలోని పంచాయతీరాజ్ పైలాన్ ఆవరణలో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లా అటవీ అధికారి వికాస్ మీనాతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణలో మొక్కలు, అడవులు అత్యంత కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. పెరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రించడంతోపాటు వాతావరణ సమతుల్యతను కాపాడేందుకు పచ్చదనాన్ని విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. వన మహోత్సవాన్ని కేవలం మొక్క లు నాటే కార్యక్రమంగా కాకుండా, ప్రకృతిని పరిరక్షించే సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ భావించాలని సూచించారు. భావితరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యక రమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, అవి



వృక్షాలుగా ఎదిగే వరకు సంరక్షించాలని పిలుపునిచ్చారు. నాటిన ప్రతి మొక్కను కాపాడినప్పుడే వన మహోత్సవ లక్ష్యం నెరవేరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు ఎఫ్‌డీఓ సత్తయ్య, జాకారం సర్పంచ్, అటవీ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చిత్తడి నేలల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు

**ములుగు ప్రతినిధి, ఆగస్టు 25(పీపుల్స్ డైరీ) :** జిల్లాలోని చిత్తడి నేలల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలని, జలవనరుల హద్దులను క్షేత్రస్థాయిలో పక్కాగా గుర్తించాలని జిల్లా కలెక్టర్, జిల్లా చిత్తడి నేలల కమిటీ చైర్మన్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం నూతన సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి చిత్తడి నేలల కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లాలోని చిత్తడి నేలల గుర్తింపు, సర్వే, హద్దుల నిర్ధారణ, తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. చిత్తడి నేలలు, జలవనరుల పరిరక్షణకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జిల్లాలోని జలవనరులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, వాటి విస్తీర్ణం, హద్దులకు సంబంధించిన వివరాలను పక్కాగా నమోదు చేయాలని సూచించారు. సర్వే, హద్దుల నిర్ధారణ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి, సమగ్ర నివేదికను రాష్ట్ర చిత్తడి నేలల ప్రాధికార సంస్థకు పంపించాలని ఆదేశించారు. జలవనరుల పరిశీలనలో నీటిపారుదల, అటవీ, రెవెన్యూ శాఖలు ప్రధాన బాధ్యత వహించాలని కలెక్టర్ తెలిపారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, పురపాలక, కాలుష్య నియంత్రణ మండలి, మత్స్య, వ్యవసాయ శాఖల అధికారులు సమన్వయంతో



పనిచేయాలని సూచించారు. శాఖల మధ్య సమన్వయం లోపించకుండా క్షేత్రస్థాయి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రతి జలవనరును స్వయంగా పరిశీలించి, వాస్తవ పరిస్థితుల ఆధారంగా వివరాలను నమోదు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పనుల పురోగతిని క్రమం తప్పకుండా సమీక్షిస్తూ, ఎక్కడైనా సమస్యలు ఎదురైతే సంబంధిత శాఖల సమన్వయంతో వెంటనే పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఎఫ్ ఓ వికాస్ మీనా, అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, ఆర్డీఓ కృష్ణవేణి, మున్సిపల్ కమిషనర్ సంపత్, డిపిఓ వెంకయ్య, డి ఏ ఓ సురేష్ కుమార్, జిల్లా ఉద్యానవ శాఖ అధికారి సంజీవరావు, డిఆర్‌డిఓ రవీందర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి

### మొగుళ్ళపల్లి ఎంపీడీవో సురేందర్

**మొగుళ్ళపల్లి, ఆగస్టు 25 (పీపుల్స్ డైరీ) :** మండలంలో వన మహోత్సవంలో భాగంగా నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని ఎంపీడీవో సురేందర్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న వనమహోత్సవంలో భాగంగా మండలంలోని ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంలో ఒక ఉద్యమంగా తీసుకోవాలని అడవులు పెరిగితే ఉష్ణోగ్రతలు తగ్గి వర్షాలు పడతాయని రానున్న తరాలకు అడవులను వృక్షజాతిని అందిస్తే మానవజాతి మునుగడకు



ప్రాణవాయువును అందించిన వారమవుతామని ఎంపీడీవో అన్నారు. వనమహోత్సవ కార్యక్రమంలో మొగుళ్ళపల్లి మండలంలోని సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు మెంబర్లు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## కరెంటు షాక్‌తో కార్మికుడు మృతి



**చిట్యాల, ఆగస్టు 25 (పీపుల్స్ డైరీ) :** చిట్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎఫ్‌సిఐ బియ్యం గోదాం సమీపంలో విద్యుత్ తీగలు లాగే పని చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి మహారాష్ట్రకు చెందిన కార్మికుడు మృతి చెందినట్లు ఎస్సై పోచం పల్లి సతీష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మహారాష్ట్ర చంద్రపూర్ జిల్లా గోందు పిప్రి మండలం నందవర్ధన్ గ్రామానికి చెందిన తాత్మేశ్వర్ పత్రోజి అనే కార్మికుడు అతని సోదరుడు మరి కొంతమందితో కలిసి గత ఎనిమిది సంవత్సరాలుగా ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ మొగుళ్ళపల్లికి చెందిన తిప్పారపు ప్రశాంత్ వద్ద విద్యుత్ స్తంభాలపై వైర్లు లాగే పనులు చేస్తున్నారు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం చిట్యాల ఎఫ్‌సిఐ గోదాం సైట్ వద్ద విద్యుత్ స్తంభం పై ఎక్కి వైరు కట్ చేస్తుండగా ప్రమాదవ శాత్తు ఆ వైర్ పక్కనే ఉన్న రన్నింగ్ విద్యుత్తు లైనుకు తగిలింది. దీంతో తీవ్రమైన కరెంటు షాక్ తగలడంతో తాత్మేశ్వర్ స్తంభంపై నుండి కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. గమనించ న తోటి కార్మికులు వెంటనే ఆటోలో చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. మృతుని సోదరుడు సచిన్ పత్రోజి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కార్మికులు కోరారు.

## వన మహోత్సవంలో మొక్కలు నాటిన ఎంపీడీవో, సర్పంచ్



**గణపురం, ఆగస్టు 25 (పీపుల్స్ డైరీ) :** వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని పీఎంశ్రీ ఆదర్శ మోడల్ పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని మంగళవారం ఇన్‌చార్జ్ ఎంపీడీవో శ్రీకాంత్, సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో వివిధ రకాల మొక్కలు నాటారు. పర్యావరణ పరి రక్షణలో మొక్కలు నాటడం, సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, విద్యార్థులు మొక్కలను సంరక్షించాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీ లించి, విద్యార్థుల ఉపాధ్యాయుల హాజరు పట్టికలను పరిశీలిం చారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనంతోపాటు విలువలతో కూడిన విద్యను అందించాలని పాఠశాల ప్రిన్సిపాల్ ఇమ్మడిశెట్టి తిరుపతికి సూచించారు. అదేవిధంగా మండలంలోని గ్రామాలలో ఆయా సర్పంచ్‌ల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నవీన్, టి ఏ నవ్య, ఫీల్డ్ అసిస్టెంట్ దూలం శ్రీదేవి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పస్రాలో ఘనంగా వన మహోత్సవం



**గోవిందరావుపేట, ఆగస్టు 25 (పీపుల్స్ డైరీ) :** వన మహోత్సవం కార్యక్రమం మండల పరిధి పసరలో మంగళవారం పసర రేంజ్ అటవీ క్షేత్రాధికారి, స్థానిక సర్పంచ్ భూక్య సుమలత మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వరుణ్‌కుమార్ సెక్షన్ ఆఫీసర్ పంచాయతీ కార్యదర్శి,ఉపాధి హామీ ఈసీ,సిఏ ,టెక్నికల్ అసిస్టెంట్ ఫీల్డ్ అసిస్టెంట్ ఉప సర్పంచ్,వార్డు సభ్యులు మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కొమ్మాలలో ఘనంగా వన మహోత్సవం

### సర్పంచ్ యమున ప్రవీణ్ నేతృత్వంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే రేవూరి

**గీసుకొండ, ఆగస్టు 25 (పీపుల్స్ డైరీ) :** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు విధిగా భాగస్వాములు కావాలని, గ్రామాల్లో విరివిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం గీసుగొండ మండలం కొమ్మాల గ్రామంలో గ్రామ సర్పంచ్ కన్నెబోయిన యమున ప్రవీణ్ ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. కొమ్మాల లక్ష్మీ నర్సింహా స్వామి ఆలయ ముఖ ద్వారం నుండి ఆలయం వరకు ఉన్న ప్రధాన రహదారి కిరువైపుల కిలో మీటరన్నర పొడువున అధికారులు, ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు, మహిళాలు, విద్యార్థులు,గ్రామస్థులు, స్థానిక సర్పంచ్ యమున ప్రవీణ్ తో కలిసి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వాతావరణ సమతుల్యత దెబ్బతినకుండా ఉండేందుకు, సరైన సమయంలో సమృద్ధిగా వర్షాలు కురిసేందుకు చెట్లు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. కేవలం మొక్కలు నాటడమే కాకుండా, వాటిని సంరక్షించేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే, సర్పంచ్ యమున ప్రవీణ్ మొక్కలు నాటారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతను, మెనూ వివరాలను ఎమ్మెల్యే



విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వై.వి. గణేష్, మండల స్పెషల్ ఆఫీసర్ రమేష్, ఎంపీడీఓ వెన్న కృష్ణవేణి, తహసీల్దార్ ఎం.డి. రియాజుద్దీన్, ఏపీఓ చంద్రకాంత్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సమ్మయ్య, ఆర్.ఐ. సాంబయ్య,వివిధ గ్రామాల సర్పంచులు అర్పిత దిలీప్ రెడ్డి, వీరేందర్, జ్యోతి, సతీష్, నాయకులు దాడి శివ, తుమ్మనపల్లి శ్రీనివాస్, గోపాల్, దుల వెంకటేశ్వర్లు, కొమ్ము శ్రీకాంత్, మగ్రి క్రాంతి, గట్టు రజిత, పంచాయతీ కార్యదర్శులు మురళి, శ్రీధర్, వీరేష్, జీపీఓలు రవి, అశోక్, వార్డు సభ్యులు యశ్వంత్, నవీన, సుమన్, రవి, అనూష, కోమల, మణి, ప్రజాప్రతినిధులు, నాయకులు ఎడ్ల బాబు, సాయిలి శ్రీను, కడారి రాజు, సాయిలి ప్రభాకర్, రాం రెడ్డి, గడ్డమీది రమేష్, జక్కుల రవి, ఈర్ల ప్రవీణ్, దూడే రాజ్ కుమార్, రాజయ్య తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పీపుల్స్‌డైరీ
కరీంనగర్
బుధవారం, 26 ఆగస్టు 2026
సంపుటి : 18, సంచిక : 164


# మెరుగైన వైద్య సేవలు అందేలా సౌకర్యాలు కల్పించాలి

## వైద్య ఆరోగ్య శాఖలో మౌళిక వసతులు, సివిల్ పనులు, పరికరాలపై వైద్య అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం, ఆగస్టు 25 (పీపుల్స్ డైరీ) :** జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా అవసరమైన మౌళిక వసతులు, వైద్య పరికరాలు, సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజతో కలిసి వైద్య ఆరోగ్య శాఖ, ఇంజినీరింగ్ శాఖ, సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ మౌళిక వసతులు, సివిల్ పనులు, వైద్య పరికరాలు, ల్యాబొరేటరీలు, దయాగ్నస్టిక్ హబ్‌ల పనితీరుపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ... అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకొని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. ప్రస్తుతం చేపడుతున్న సివిల్ పనులు భవిష్యత్ అవసరాలకు కూడా ఉపయోగపడేలా దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేపట్టాల్సిన సివిల్ పనులను ప్రాధాన్యతా క్రమంలో గుర్తించాలని అన్నారు. ప్రస్తుతం రోగుల సేవలకు అత్యవసరంగా అవసరమైన సౌకర్యాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, అవసరం లేని పనులకు నిధులు ఖర్చు చేయవద్దని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిధులను అత్యంత సమర్థవంతంగా, పొదుపుగా వినియోగించాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సివిల్ పనులకు సంబంధించి సుమారు రూ. 5.20 కోట్ల అంచనాలతో ప్రతిపాదనలు సిద్ధం చేసినందున వాటిని వేగంగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

### ఏరియా ఆసుపత్రులకు పరికరాల కొనుగోలుకు నిధులు

సత్తుపల్లి, మధిర ఏరియా ఆసుపత్రులకు అవసరమైన వైద్య పరికరాల కోసం మొదటి దశలో రూ. 30 లక్షల చొప్పున, కల్లూరు సి.హెచ్.సికి రూ.20 లక్షలు మంజూరు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. వైద్య పరికరాల ఎంపికలో ఒకే పరికరంతో ఎక్కువ సంఖ్యలో పరీక్షలు నిర్వహించే అవకాశం ఉండేలా చూడాలని అన్నారు. పరికరాలకు గ్యారెంటీతో పాటు ప్రాథమిక నిర్వహణ, సర్వీసింగ్‌కు సంబంధించి హామీ ఉండేలా కొనుగోళ్లు చేపట్టాలని సూచించారు. కెనరా బ్యాంకు ద్వారా 10 ఆర్ఓ ప్లాంట్లు అందించేందుకు ముందుకు వచ్చినందున వాటిని ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రితో పాటు అవసరమైన ఇతర ఆసుపత్రుల్లో వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. అత్యవసర సివిల్ మౌళిక వసతుల అవసరం ఉన్న ఆసుపత్రుల్లో తక్కువ వ్యయంతో, వేగంగా ఏర్పాటు చేయగల ప్రీ-ఫ్యాబ్రికేటెడ్ నిర్మాణాలను అవసరమైన చోట వినియోగించాలని అన్నారు. సివిల్ పనుల్లో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని ఆదేశించారు.

### ఆసుపత్రుల్లో వైద్యులు అందుబాటులో ఉండాలి

ఆసుపత్రుల్లో వైద్యులు అందుబాటులో లేరని, వైద్యుల కుర్చీలు ఖాళీగా ఉన్నాయని ఫిర్యాదులు రావడం నివారించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి వైద్యుడు సమయానికి విధులకు హాజరై, ప్రత్యామ్నాయ షిఫ్ట్ వైద్యుడు వచ్చే వరకు విధుల్లో ఉండాలని సూచించారు. ప్రజలకు వైద్యుడు అందుబాటులో లేరనే పరిస్థితి ఎట్టి పరిస్థితుల్లోనూ ఉండకూడదని అన్నారు. అవసరం లేని డిప్యూటేషన్లను నివారించాలని, రోగుల అవసరాలు ఉన్నప్పుడు మాత్రమే డిప్యూటేషన్లు ప్రతిపాదించాలని అన్నారు. డిప్యూటేషన్ల విషయంలో పరిపాలనా అవసరాలకే ప్రాధాన్యత ఇవ్వాలని, ఎలాంటి సిఫార్సులకు తావు ఇవ్వవద్దని స్పష్టం చేశారు.

### కొత్త పెన్షన్ల మంజూరుకు అర్హుల వివరాలను వెంటనే పంపాలి

ప్రభుత్వం కొత్తగా పెన్షన్లు మంజూరు చేస్తున్నందున, జిల్లాలోని అర్హత కలిగిన వారికి పెన్షన్లు మంజూరయ్యేలా అవసరమైన సమాచారాన్ని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారికి వెంటనే పంపించాలని సూచించారు. అర్హతల పరిశీలన, అవసరమైన ధృవీకరణ ప్రక్రియను అత్యంత త్వరగా పూర్తి చేయాలని, ఒక్క అర్హుడూ ప్రభుత్వ సంక్షేమ పథకం ప్రయోజనం నుంచి మినహాయించ బడకుండా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

### ఆసుపత్రుల సమస్యలను వెంటనే నివేదించాలి


ఆసుపత్రుల్లో ఏ సమస్య తలెత్తినా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పత్రికల్లో వార్తలు వచ్చిన తర్వాత లేదా ఇతర మార్గాల ద్వారా సమస్యలు తనకు తెలిసే పరిస్థితి ఉండకూడదని, క్షేత్రస్థాయి అధికారులు సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కరించాలని సూచించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు స్థానిక సంస్థలతో సమన్వయం చేసుకోవాలని అన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి స్థానిక సంస్థల ద్వారా ఆసుపత్రులను శుభ్రపరిచేలా షెడ్యూల్ రూపొందించాలని సూచించారు. ఒక వారం ఆసుపత్రులు, మరో వారం గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలను శుభ్రపరిచే విధంగా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు.

# చిట్యాల నూతన సీఐగా సతీష్



**చిట్యాల, ఆగస్టు25 (పీపుల్స్ డైరీ) :** సాధారణ బదిలీల్లో భాగంగా చిట్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పని చేస్తున్న దగ్గు మల్లేష్ యాదవ్ మంగళవారం బదిలీ అయినట్లు బదిలీల్లో భాగంగా ఆయనకు మల్టీ జోన్ 1 హైదరాబాద్ కు బదిలీ అయినట్లు సమాచారం. ఆయన స్థానంలో సిఎస్ బి వరంగల్ కమిషనరేట్ లో విధులు నిర్వహిస్తున్న యాద్లపల్లి సతీష్ నూతన చిట్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు.

# జాతీయ లోక్ అదాలత్ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం



**మంచిర్యాల, ఆగస్టు 25(పీపుల్స్ డైరీ) :** చెన్నూరులో సెప్టెంబర్ 12న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేసేందుకు ఏర్పాట్లు ముమ్మరం చేస్తున్నారు. ఇందులో భాగంగా చెన్నూరు కోర్టులో స్థానిక మెజిస్ట్రేట్ పర్వతపు రవి అధ్యక్షతన కోర్టు సిబ్బంది, న్యాయవాదులు మరియు బార్ అసోసియేషన్ సభ్యులతో సమన్వయ సమావేశం నిర్వహించి ఏర్పాట్లను సమీక్షించారు. లోక్ అదాలత్ ద్వారా ఎక్కువ సంఖ్యలో కేసులను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న కేసులను గుర్తించి సంబంధిత పక్షాలతో సమన్వయం చేసుకుంటూ రాజీ మార్గంలో పరిష్కారమయ్యేలా కృషి చేయాలని న్యాయవాదులకు సూచించారు. అలాగే కోర్టుకు వచ్చే కక్షిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన వసతులు కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొలిపాక రవీందర్, సెక్రటరీ ఎస్. రమేష్, ప్రతినిధులు కాగిత మహేష్, పున్నం, పీ . లక్ష్మణ్, ప్రభాకర్, శ్రీలత, రమాదేవి, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# డిజిటల్ క్రాప్ సర్వేలో పంట నమోదు చేసుకోవాలి : ఏఈఓ సన్నీ గౌడ్



**చిట్యాల, ఆగస్టు 25 (పీపుల్స్ డైరీ) :** 2026-27 వానాకాలం సీజన్ పంటల నమోదు సర్వే డిజిటల్ క్రాప్ సర్వే ప్రారంభమైనట్లు పంటల నమోదు ప్రక్రియకు ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక వాలంటీర్ ను వ్యవసాయ శాఖ ద్వారా నియమించడం జరిగిందని మండల వ్యవసాయ విస్తరణ అధికారి చిర్ర సన్నీ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంబంధిత రెవెన్యూ గ్రామానికి చెందిన వాలంటీర్ ఆయా గ్రామానికి చెందిన మొత్తం రైతుల యొక్క పంట పొలాలకు వెళ్లి సందర్శించి రైతు వేసిన పంట యొక్క వివరాలను ఫోటో క్యాప్చర్ చేసి ఆన్లైన్ లో నమోదు చేస్తారని తెలిపారు. ఈ సర్వే ద్వారా నమోదు చేసిన పంటల వివరాల ఆధారంగానే ప్రభుత్వం రైతుల వద్ద నుండి ప్రత్తి వరి మరియు మిగతా పంటల కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. మీ గ్రామానికి సంబంధించిన వాలంటీర్ పంటల సర్వేకి వచ్చినప్పుడు రైతులు వారికి సహకరించి మీ యొక్క పంట సాగు వివరాలను నమోదు చేయించుకొని (మార్కెటింగ్) పంట విక్రయించే సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకోకుండా ఉండాలని ఆమె సూచించారు.

# సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు మండల్ యాదవ్

## కుడా చైర్మన్, ఓబీసీ చైర్మన్,ఎస్.సుందర్ రాజ్ యాదవ్



**హనుమకొండ, ఆగస్టు 25 (పీపుల్స్ డైరీ) :** సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు బీపీ మండల్ జయంతిని స్మరించుకోవడం ఎంతో గర్వకారణమని మాజీ కుడా చైర్మన్, ఓబీసీ చైర్మన్ ఎస్ .సుందర్ రాజ్ యాదవ్ అన్నారు....హనుమకోండ రాంనగర్ లో బీసీ భవన్ లో మంగళవారం బీపీ మండల్ మండల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కూడా చైర్మన్, ఓబీసీ చైర్మన్ ఎస్ .సుందర్ రాజ్ యాదవ్ హజరై పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సమాజంలో అన్ని వర్గాలకు సమాన అవకాశాలు, విద్య, ఉద్యోగాల్లో న్యాయం అందాలనే లక్ష్యంతో పని చేశారని గుర్తు చేశారు. ఆయన నాయ కత్వంలో ఏర్పడిన మండల్ కమిషన్ భారతదేశ సామాజిక చరిత్రలో ఒక కీలక మలుపుగా నిలిచిందన్నారు. వెను కబడిన వర్గాల సామాజిక, విద్యా పరిస్థి తులను అధ్యయనం చేసి వారికి తగిన అవకాశాలు కల్పించాలనే సిఫార్సులు చేయడం ద్వారా బీపీ మండల్ సామాజిక సమానత్వానికి బలమైన పునాది వేసిందని చెప్పారు.నేటి యువత బీపీ మండల్ జీవితాన్ని, ఆయన పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ ప్రధాన కార్యదర్శి,ప్రొఫెసర్ గడ్డం భాస్కర్, ఉద్యమకారుడు గంగాపురం వేణుమాధవ్ గౌడ్, మేనం శ్యామ్ ,యాదగిరి గౌడ్, నాగరాజు యాదవ్ , చిరంజీ వి యాదవ్ ,యుగేందర్ యాదవ్ , బీసీ మహిళా నాయకులు పద్మజ, మౌనిక పాల్గొన్నారు.

# సర్పంచుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి!





**కరకగూడెం, ఆగస్టు 25 (పీపుల్స్ డైరీ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం: గ్రామపంచాయతీల అభివృద్ధి, సర్పంచుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కరకగూడెం మండల గ్రామపంచాయతీల సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు చౌలం కేశవరావు, ఉపాధ్యక్షుడు కల్తి విజయ్‌కుమార్ కోరారు. సర్పంచులు తమ పదవీకాలంలో ప్రజలకు సేవలందిస్తూ విధులు నిర్వహిస్తున్న సమయంలో మృతి చెందితే, వారి కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం సర్పంచులకు అందుతున్న గౌరవ వేతనం తక్కువగా ఉందని, పెరుగుతున్న ఖర్చులకు అనుగుణంగా గౌరవ వేతనాన్ని కనీసం రూ.15 వేల నుంచి రూ.20 వేల వరకు పెంచాలని కోరా రు. గ్రామపంచాయతీల పరిపాలన సక్రమంగా సాగేందుకు పంచాయతీ కార్యదర్శులకు రెండు గ్రామపంచాయతీల బాధ్యతలు అప్పగించకుండా, ఒక్కో కార్యదర్శికి ఒక్క పంచాయతీ బాధ్యత మాత్రమే అప్పగించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో పారిశుధ్యం, తాగునీరు, వీధుల నిర్వహణ తదితర పనులకు సిబ్బంది కొరత ఏర్పడకుండా అవసరమైన మేరకు ఎంపీడీవో వర్కర్ల సంఖ్యను పెంచాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి గ్రామపంచాయతీ అభివృద్ధికి ప్రభుత్వం సంవత్సరానికి కనీసం రూ.5 లక్షల ప్రత్యేక నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.

# కండక్టర్ పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వాలి :మారపల్లి మల్లేష్

**చిట్యాల, ఆగస్టు 25 (పీపుల్స్ డైరీ) :** తెలంగాణ ఆర్టీసీలో త్వరలో భర్తీ చేస్తామని ప్రకటించిన కండక్టర్ పోస్టులకు వెంటనే నోటిఫికేషన్ విడుదల చేసి నిరుద్యోగులకు న్యాయం చేయాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ అన్నారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాట్లాడుతూ 1500 కండక్టర్ పోస్టులను రెగ్యులర్ ప్రాతిపదికన భర్తీ చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఇంతవరకు వాటికి నోటిఫికేషన్ విడుదల చేయక పోవడం సరైనది కాదన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణ నిరుద్యోగులకు తీవ్రమైన అన్యాయం జరిగిందని అలాంటి పరిస్థితులు మళ్లీ రాకుండా స్వరాష్ట్రంలో అన్ని ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్స్ విడుదల చేసి కనీస అవసరాలు కూడా తీర్చుకోలేని పరిస్థితిలో ఉన్న నిరుద్యోగ అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి వారికి న్యాయం చేయాలన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి అందించే అవకాశాలపై ప్రభుత్వం ఆలోచించి వారిని ఆదుకోవాలని అన్నారు.



# ప్లాస్టిక్‌కు దూరంగా.. పర్యావరణానికి చేరువగా!

## ఎంజీఎం పాఠశాల విద్యార్థుల అవగాహన ర్యాలీ

**గణపురం, ఆగస్టు 25 (పీపుల్స్ డైరీ) :** ప్లాస్టిక్ కవర్లు, వస్తువుల వినియోగంతో పర్యావరణానికి కలుగుతున్న నష్టాలపై చైతన్యం కల్పించేందుకు గణపురం మండలంలోని చెల్పూర్ గ్రామంలోని ఎంజీఎం హైస్కూల్ విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. పాఠశాలలో 1 నుంచి 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు చేతుల్లో అవగాహన నినాదాలతో కూడిన ప్లకార్డులు పట్టుకుని గ్రామంలో ర్యాలీగా తిరిగారు. ప్లాస్టిక్ కవర్ల వినియోగం వల్ల పర్యావరణ కాలుష్యం పెరుగుతోందని, పశువులు, ఇతర జీవరాశులకు ముప్పు ఏర్పడుతోందని విద్యార్థులు గ్రామస్థులకు వివరించారు. ప్లాస్టిక్ కవర్లకు బదులుగా పేపర్ కవర్లు, క్లాత్ బ్యాగులను వినియోగించాలని సూచించారు. ఇంటి నుంచే ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేలా ప్రతి ఒక్కరూ చర్యలు తీసుకోవాలని కోరారు. ర్యాలీ సందర్భంగా విద్యార్థులు చేసిన నినాదాలు గ్రామస్థులను ఆకట్టుకున్నాయి. చిన్నారులు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడంపై పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండంట్ జి. సతీష్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కావటి రవీందర్, ఉప సర్పంచ్ మల్హార్ రావు, కొత్త వెంకన్న, డాక్టర్ స్వాతి, ప్రిన్సిపాల్ మధుకర్, డైరెక్టర్లు శ్రీనివాస్, తిరుపతి, రమాదేవి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి



**నర్సంపేట, ఆగస్టు 25 (పీపుల్స్ డైరీ) :** విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు న్యాయంగా దక్కాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ చేపట్టిన ఉద్యమం కొనసాగుతోంది.ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని వైఎస్సార్ తీసుకొచ్చారని పదేపదే గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ నాయకులు, నేడు అదే పథకం అమలులో నిర్లక్ష్యం జరుగుతున్నా మౌనం వహించడం దారుణమని బీజేపీ నేతలు మండిపడుతున్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడే విధానాలను ప్రభుత్వం వెంటనే విడనాడాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో "ఫీజు బకాయి -- బీజేపీ లడాయి" పేరుతో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు అధ్యక్షతన హైదరాబాద్ లో నిర్వహిస్తున్న రెండవ రోజు నిరాహార దీక్ష కార్యక్రమంలో బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ, విద్యార్థులకు పూర్తి న్యాయం జరిగే వరకు బీజేపీ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఫీజు బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేసి విద్యార్థుల విద్యాభ్యాసానికి ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థుల హక్కుల కోసం జరిగే ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి, ప్రభుత్వం దిగివచ్చే వరకు బీజేపీ శ్రేణులు ఐక్యంగా పోరాడుతాయని తెలిపారు.విద్యార్థులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి స్పష్టం చేశారు.


# గ్రావెల్ దందాపై చర్యలు తీసుకోండి..

## లక్ష్మీనగరం గిరిజనుల ఫిర్యాదు



**నూగురు వెంకటాపురం, ఆగస్టు 25 (పీపుల్స్ డైరీ) :** ప్రభుత్వ భూమిలో అక్రమంగా గ్రావెల్ ను అమ్ముకుంటున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లక్ష్మీనగరం గిరిజనులు డిప్యూటీ తహసిల్దార్ మహేందర్ కు మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. ఎటువంటి అనుమతులు లేకుండా టీఎస్ 02 ఇ 5356 నంబరు గల జెసిబిని తవ్వకాల్లో ఉపయోగిస్తూ, ట్రాక్టర్ల సహాయంతో గ్రావెల్ ను తరలిస్తున్న వాహనాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిలో ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు, మరికల సర్పంచ్, ఇతర వ్యక్తులు ఉన్నట్లు తెలిపారు. ఒక ఎకరం ప్రభుత్వ భూమిని గ్రామం అవసరాల నిమిత్తం గ్రామ పెద్దలు కేటాయించినట్లు, ఆ భూమిలో గ్రావెల్ తరలిస్తున్నారని తెలుసుకొని గ్రామస్తులే ప్రత్యక్షంగా అడ్డుకున్నట్లు తెలిపారు. కావాలనే గ్రామస్తులపై తప్పుడు కేసులు పెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారని వాపోయారు. అవసరమైతే ఆ భూమిని రక్షించుకునేందుకు ఉద్యమం చేస్తామని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉయిక సుబ్బయ్య, రమేష్, నీలయ్య, లక్ష్మయ్య, నాగయ్య, అధిక సంఖ్యలో లక్ష్మీనగరం గ్రామస్తులు పాల్గొన్నారు.

# డిజిటల్ క్రాప్ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలి



**శాయంపేట, ఆగస్టు 25,(పీపుల్స్ డైరీ) :** శాయంపేట మండలం హుస్సేన్‌పల్లి గ్రామంలో జరుగుతున్న డిజిటల్ క్రాప్ సర్వే (డీసీఎస్) ప్రక్రియను మండల వ్యవసాయ అధికారి ప్రియదర్శిని, వ్యవసాయ విస్తరణ అధికారి అన్వేష్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా డీసీఎస్ వాలంటీర్లు నిర్వహిస్తున్న పంటల సర్వే ప్రక్రియను పరిశీలించి, సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ డిజిటల్ క్రాప్ సర్వేను వీలైనంత త్వరగా పూర్తి చేయడంతో పాటు, ప్రతి వివరాన్ని అత్యంత జాగ్రత్తగా, క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా నమోదు చేయాలని సర్వేయర్లకు సూచించారు. రైతుల భూమి, సాగు చేస్తున్న పంట, విస్తీర్ణం తదితర వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సర్వే నిర్వహించాలని తెలిపారు.డిజిటల్ క్రాప్ సర్వే నిర్వహించే సమయంలో రైతులు తమ పొలాల్లో అందుబాటులో ఉండి, సర్వేయర్లకు అవసరమైన సహకారం అందించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. రైతుల సహకారంతో డీసీఎస్ ప్రక్రియను మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా పూర్తి చేయవచ్చని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నోటిఫై చేసిన 7 వరి రకాల విత్తనాలను సాగు చేస్తున్న రైతులు, ప్రభుత్వం ప్రకటించిన రూ.500 బోనస్ ప్రయోజనం పొందేందుకు తమ పంట వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని తెలిపారు. గడువులోగా నమోదు చేసుకోని రైతులు బోనస్ ప్రయోజనాన్ని పొందడంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉన్నందున, రైతులు ఈ ప్రక్రియను సకాలంలో పూర్తి చేసుకోవాలని సూచించారు. డీలర్ దుకాణాల ద్వారా విత్తనాలు కొనుగోలు చేసిన రైతులు తమ పట్టాదారు పాస్‌బుక్,ఆధార్ కార్డుతో సంబంధిత డీలర్లను సంప్రదించి విత్తన కొనుగోలు వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని తెలిపారు.



## మహాధర్నా కొరకు సన్నాహక సమావేశం

**ఏన్కూరు, ఆగస్టు 25 (పీపుల్స్ డైరీ) :** తెలంగాణా ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు ఈ నెల 27 వ తారీఖున జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద జరుపనున్న మహా ధర్నా కార్యక్రమం విజయవంతం చేసేందుకు ప్రభుత్వ కళాశాల ఏన్కూర్ లో మహా ధర్నా కొరకు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రధానాచార్యుల సంఘం జిల్లా అధ్యక్షులు, ఏన్కూరు కళాశాల ప్రిన్సిపాల్ మీటకోటి సింహాచలం, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అందురూ పాల్గొని, మహా ధర్నాలో అందరూ విధిగా పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయవలిసినదిగా కోరారు.

## రాజకీయంగా ఎదుర్కోలేకే తప్పుడు ఆరోపణలు



**మణుగూరు, ఆగష్టు 25 (పీపుల్స్ డైరీ) :** 5వేల ఎకరాలు అక్రమ సంపాదన అంటూ విష ప్రచారాలు చేస్తున్నారు. అవి ప్రజలకు పంచి పెట్టడానికి నేను సిద్ధంగా ఉన్నాను. వాటిని నిరూపించాలని డిమాండ్ చేస్తున్నా. సామాన్య కుటుంబం నుంచి వచ్చిన నాకు కనీసం మణుగూరులో సొంత నివాసం లేకుండా ప్రజా సేవకే అంకితం అయ్యాను. రాజకీయంగా లబ్ధి పొందాలని, వ్యక్తిత్వం దెబ్బతీసే విధంగా చేయడం సిగ్గుచేటు. దుర్మార్గం అయిన వేదింపులు మాత్రమే. తనను రాజకీయంగా ఎదుర్కోలేకనే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారు. దమ్ము ఉంటే రాజకీయంగా కోట్లాడుదామని సవాల్ విసిరారు. ప్రజా క్షేత్రంలో కేసీఆర్ స్ఫూర్తి తో ప్రజల్లో ఉంటూ 420 కాంగ్రెసు హామీలను నెరవేర్చే దాకా ఊరుకోం. అక్రమ కేసులు పెట్టీ 50 ఎకరాల కూడబెట్టుకున్నది ఎవరో వారికి తెలుసు అన్నారు. తన ఆస్తులు ప్రజలకు పంచేందుకు సిద్ధం అని వారి ఆస్తులు నిరుపేదలకు పంచేందుకు సిద్ధమా అని సవాల్ విసిరారు.

## చలో కలెక్టరేట్‌ను విజయవంతం చేయండి

### టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డిఎస్. నాగేశ్వరరావు పిలుపు



**ఏన్కూర్, ఆగస్టు 25 (పీపుల్స్ డైరీ) :** ఉపాధ్యాయ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ సాధన కోసం చేపట్టిన చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డిఎస్. నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, రెండవ పిఆర్సీని అమలు చేయాలని, ఆరు పెండింగ్ డిఏ లను వెంటనే చెల్లించాలని ఉపాధ్యాయ ఉద్యోగుల హెల్త్ స్కీమును పూర్తిస్థాయిలో అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 27వ.తేదీన కలెక్టరేట్ ముందు జరిగే మహా ధర్నాలో ఉద్యోగ, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాధర్నాను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు బి.రామ్ చంద్,మూడ్ పుల్లయ్య, కల్లూరు మండల అధ్యక్షుడు ఆదినారాయణ,కల్లూరు మండల కోశాధికారి కృష్ణ నాయక్,శంకర్రావు రాఘవరావు, హతీరామ్, భావ్ చంద్, సింగ్య, జరపల పుల్లయ్య, శ్రీదేవి, శ్యాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటిన సర్పంచ్




**కరకగూడెం, ఆగష్టు 25 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని సమత్ భట్టు పల్లి గ్రామ పంచాయతీ పరిధిలో వీరపురం గ్రామంలో వన మహోత్సవంలో భాగంగా గ్రామ ప్రధాన రోడ్డుకు ఇరువైపులా గ్రామస్తులు పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ కొమరం సత్యనారాయణ యువకులు, మహిళలు కలిసి గుంతలు తీసి పలు రకాల పూలు, నీడనిచ్చే మొక్కలను నాటారు. అనంతరం వాటికి నీరు పోసి, రక్షణ కంచెలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొమరం సత్యనారాయణ మాట్లాడుతూ... రోజురోజుకు కాలుష్యం పెరిగిపోతున్న నేపథ్యంలో పచ్చదనం ఎంతో అవసరమని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలిని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. నాటిన మొక్కలను కేవలం నాటడంతో సరిపెట్టకుండా, వాటిని బిడ్డల్లా సంరక్షించి వృక్షాలుగా తీర్చిదిద్దే బాధ్యత గ్రామస్తులందరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమం లో ఏపిఎం గడ్డం పాపారావు పంచాయతీ కార్యదర్శి సురేష్,గ్రామ పెద్దలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# "రేగాకు రాజకీయ భిక్ష పెట్టింది కాంగ్రెస్ పార్టీ ..!"

### "ప్రజల ముందుకు రాలేకపోయిన మాజీ ఎమ్మెల్యే.. సీఎం గురించి మాట్లాడే స్థాయి మీది కాదు!"

### "ఖబడ్దార్ రేగా కాంతారావు.. నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడు!"
### కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్



**కరకగూడెం, ఆగష్టు 25,(పీపుల్స్ డైరీ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలను కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ తీవ్రంగా ఖండించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. "ఏం సాధించారని ఈ ర్యాలీలు. సుమారు నెల రోజులుగా ప్రజల ముందుకు ఎందుకు రాలేదు? ఆరోపణలు వచ్చిన నాటి నుంచి ప్రజలకు సమాధానం చెప్పకుండా ఇప్పుడు బయటకొచ్చి నీతులు చెప్పడం హాస్యాస్పదంగా ఉంది" అని అన్నారు. "ఒక మహిళ చేసిన ఆరోపణలు ఏమిటి? మీ ఇద్దరి మధ్య లావాదేవీలకు సంబంధించిన ఆరోపణలు నిజం కాదా? ఆ మహిళ ఫిర్యాదు మేరకు దీచీూ సెక్షన్ 69, 351(2) కింద కేసు నమోదైనట్లు చెబుతున్న నేపథ్యంలో, ఈ అంశాలపై ప్రజలకు స్పష్టమైన వివరణ ఇవ్వాల్సిన బాధ్యత మీపై లేదా?" అని సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ప్రశ్నించారు. "'నిప్పు లేనిదే పొగ రాదు' అన్నట్లు.. ఆరోపణలు వచ్చిన తర్వాత ఇన్ని రోజులు ప్రజలకు దూరంగా ఉండటానికి కారణం ఏమిటి? తప్పు లేదని చెబుతున్నప్పుడు ప్రజల ముందుకు వచ్చి వాస్తవాలను వివరించాల్సిన బాధ్యత లేదా?" అని ప్రశ్నించారు. "ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పై వ్యక్తిగత స్థాయిలో అనుచిత వ్యాఖ్యలు చేయడం రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురించి మాట్లాడే నైతిక స్థాయి రేగా కాంతారావుకు లేదు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు" అని అన్నారు. "పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే . పాయం వెంకటేశ్వర్లు నాయకత్వంలో నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు ప్రత్యక్షంగా చూస్తున్నారు. ప్రజల కోసం పనిచేస్తున్న ప్రభుత్వాన్ని విమర్శించే ముందు గతంలో మీరు ప్రజలకు ఏం చేశారో చెప్పాలి" అని ఇక్బాల్ హుస్సేన్ ప్రశ్నించారు. "సుమారు నెల రోజులుగా ప్రజలకు దూరంగా ఉండి, ఇప్పుడు ర్యాలీలు నిర్వహించి ఏదో గొప్ప పోరాటం చేసినట్లు మాట్లాడటం ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం తప్ప మరొకటి కాదు. నిజంగా ప్రజల కోసం పోరాడే నాయకుడైతే ప్రజల ముందుకు వచ్చి ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సింది" అని అన్నారు. "రాజకీయ విమర్శలకు మేము భయపడేది లేదు. కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి పై గానీ, మంత్రులపై గానీ, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పై గానీ, కాంగ్రెస్ పార్టీ నాయకులపై గానీ వ్యక్తిగతంగా అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదు" అని స్పష్టం చేశారు. చివరగా "రాష్ట్ర ప్రజలు అభివృద్ధిని చూస్తున్నారు.. మాటల రాజకీయాలను కాదు. ఎవరు ప్రజల కోసం పనిచేస్తున్నారో, ఎవరు కేవలం రాజకీయ ఆరోపణలతో కాలం గడుపుతున్నారో ప్రజలకు స్పష్టంగా తెలుసు. ర్యాలీలు, వ్యక్తిగత విమర్శలతో ప్రజల తీర్పును మార్చలేరు" అని సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ నాయకులు, మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, బూత్ – గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళలు, యువకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ బిక్ష పెట్టిన కాంగ్రెస్‌ను విమర్శించే స్థాయి నీకు లేదు...

**మణుగూరు, ఆగష్టు 25 (పీపుల్స్ డైరీ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు లోని డివిఆర్ ఫంక్షన్ హాల్ నందు మణుగూరు మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ పంజాగుట్టలో ఒక యువతి పెట్టిన కేసుకు భయపడి 25 రోజులు ఎవరి కంటికి కనపడకుండా దొంగలాగా దాక్కున్నావ్ అని విమర్శించారు, నీపై పెట్టిన కేసు అక్రమ కేసు అయితే నువ్వు తిరిగి ఆ యువతపై కేసు పెట్టే దమ్ము ఉందా ఒకవేళ ఉంటే కేసు పెట్టి నీ సత్తా నిరూపించుకో అని ఎద్దేవా చేశారు, తెలంగాణ ఉద్యమం అప్పుడు సంతకం పెట్టకుండా, రాజీనామా చేయకుండా దొంగలాగా దాక్కొని తిరిగిన ద్రోహివి నువ్వు అంటూ విమర్శించారు, రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన కాంగ్రెస్ పార్టీని విమర్శించే స్థాయి నీకు లేదు, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లను, రేవంత్‌రెడ్డిని మంత్రులను ఇంకొకసారి విమర్శిస్తే మీ అంతు చూస్తామంటూ హెచ్చరించారు, స్థానికంగా ఉన్న రైతులను బెదిరించి కుట్రల పన్ని అకారణంగా వాళ్ళ వద్ద నుండి భూములు లాక్కున్నావు, అవి పంచి పెట్టడానికి సిద్ధంగా ఉన్నావా అంటూ సవాల్ విసిరారు, నియోజకవర్గంలో నీకు విలువలేదు అందుకే కార్యకర్తలతో కలిసి తప్పుడు ర్యాలీలు తీస్తున్నావు నియోజకవర్గ ప్రజలు కూడా నిన్ను అసహ్యించుకుంటున్నారంటూ గేలి చేశారు.



## కాంగ్రెస్ నాయకులు హద్దు దాటి మాట్లాడితే తాటతీస్తాం

### మా నాయకున్ని విమర్శిస్తే సహించేది లేదు : టీఆర్ఎస్



**కరకగూడెం, ఆగష్టు 25 (పీపుల్స్ డైరీ) :** మా నాయకుడు మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావును విమర్శిస్తూ కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నాయకులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మంగళవారం కరకగూడెం పార్టీ కార్యాలయంలో విలేఖరల సమావేశంలో వారు మాట్లాడుతూ...మా నాయకుడు రేగాపై వ్యక్తిగత విమర్శలు చేయడం మానుకుని,ప్రజలకు ఇచ్చిన హామీలపై కాంగ్రెస్ నాయకులు ముందుగా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రేగా కాంతారావుకు రాజకీయ భిక్ష పెట్టింది కాంగ్రెస్ కాదు.. ప్రజలే రాజకీయంగా ఆదరించి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించారు. ప్రజల తీర్పును ఏ పార్టీ నాయకుడూ తన ఖాతాలో వేసుకోవద్దు" అని బీఆర్ఎస్ నాయకులు ఘాటుగా వ్యాఖ్యానించారు. రేగా కాంతారావును విమర్శించే ముందు కాంగ్రెస్ నాయకులు తమ ప్రభుత్వ పనితీరును ఒక్కసారి అద్దంలో చూసుకోవాలని అన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఏమయ్యాయి? ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఎన్ని అమలు చేశారు? నియోజకవర్గానికి ఎన్ని కొత్త అభివృద్ధి పనులు తీసుకొచ్చారు? అనే ప్రశ్నలకు సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. రేగా కాంతారావుపై వచ్చిన ఆరోపణలు, కేసుల అంశాన్ని రాజకీయంగా ప్రస్తావించడంపై బీఆర్ఎస్ నాయకులు స్పందిస్తూ.."రేగా కాంతారావుపై నమోదైన కేసును సంబంధిత న్యాయస్థానం ఇప్పటికే కొట్టివేసింది.కోర్టు తీర్పుతో ముగిసిన అంశాన్ని మళ్లీ మళ్లీ రాజకీయ విమర్శలకు ఉపయోగించడం సరికాదు. కోర్టు తీర్పును గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉంది" అని అన్నారు. "ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే వ్యక్తిగత విమర్శలు చేయడం మీ చేతకానితనానికి నిదర్శనమని,చట్టపరంగా ముగిసిన అంశాలను పట్టుకుని రాజకీయ ప్రత్యర్థిని బలహీనపర్చాలని చూడటం ప్రజలు గమనిస్తున్నారు"అని పేర్కొన్నారు. రేగా కాంతారావుపై వచ్చిన ఆరోపణలను పదేపదే ప్రస్తావిస్తూ రాజకీయ లబ్ధి పొందాలని కాంగ్రెస్ నాయకులు చూస్తున్నారని, కానీ ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. "కోర్టు కొట్టివేసిన కేసును కూడా రాజకీయ ప్రచారంలోకి తీసుకురావడం ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించలేరు" అని స్పష్టం చేశారు. "ముందు రేగా కాంతారావు ఆస్తుల గురించి ప్రశ్నించే నైతిక హక్కు మీకుందా? మీ పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధుల ఆస్తుల వివరాలను కూడా ప్రజల ముందు పెట్టండి.అప్పుడు ఎవరు ఎవరిని ప్రశ్నించాలో ప్రజలే నిర్ణయిస్తారు" అని సవాల్ విసిరారు. రేగా కాంతారావు మాజీ ఎమ్మెల్యేగా నియోజకవర్గ ప్రజల మధ్యే ఉన్నారని, ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై చర్చకు సిద్ధమైతే బహిరంగ వేదికపైకి రండి" అని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల సోమయ్య,సర్పంచులు కొమరం సత్యనారాయణ,వట్ట సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల స్థలాల కోసం జర్నలిస్టుల పాదయాత్ర

### ఏన్కూరులో ఘన స్వాగతం




**ఏన్కూరు, ఆగష్టు 25 (పీపుల్స్ డైరీ) :** జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర మంగళవారం ఏన్కూర్ మండలానికి చేరుకుంది. మూడో రోజుకు చేరుకున్న పాదయాత్రకు స్థానిక జర్నలిస్టులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. కారేపల్లి, కామేపల్లి మీదుగా సాగిన పాదయాత్ర ఏన్కూర్ మండలం లింగన్నపేటకు చేరుకున్న అనంతరం అక్కడి నుంచి కొనసాగింది. ఈ సందర్భంగా జర్నలిస్టు నాయకులు మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తున్న జర్నలిస్టులకు సొంత ఇంటి స్థలం లేకపోవడం బాధాకరమన్నారు. జర్నలిస్టుల ఆత్మగౌరవం, భవిష్యత్ భద్రత కోసం ఇళ్ల స్థలాల సాధన ఉద్యమాన్ని కొనసాగిస్తున్నామని, అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు కేటాయించే వరకు పోరాటం ఆగదని ఖమ్మం జిల్లా టిడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షుడు ఖదీర్ ,జనరల్ సెక్రటరీ శ్రీనివాసరెడ్డి తెలిపారు. అనంతరం జర్నలిస్టులు తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని తహసీల్దార్ సీహెచ్ శేషగిరిరావుకు వినతిపత్రం అందజేశారు. మండలంలోని అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో జర్నలిస్టులు, జుజ్జూరి కృష్ణమాచారి, ఎల్ నరసింహారావు, కంభంపాటి శ్రీనివాసరావు ఇమామ్, ఎమ్మెస్ గోపాలరావు, బి గోపికృష్ణ,సి హెచ్ రాంబాబు, అశోక్ రెడ్డి, ఇస్లావత్ నరసింహ, సాయి, సీపీఎం మండల కార్యదర్శి దొంతబోయిన నాగేశ్వరరావు, సీపీఐ మండల కార్యదర్శి జాగర్లమూడి రంజిత్‌కుమార్, ఏఎంసి చైర్మన్ గుగులోతు లచ్చిరాం నాయక్, నిమ్మల నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## బిటిపిఎస్ కళాకారునికి సన్మానం



**పినపాక, ఆగష్టు 26(పీపుల్స్ డైరీ) :** 80 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఇటీవల హైదరాబాదు లోని రవీంద్రభారతి లో జరిగిన కార్యక్రమంలో వందే భారత్ జాతీయ సమైక్యత అవార్డు గ్రహీత సిద్దెల హుస్సేన్ ను భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ చీఫ్ ఇంజనీర్ బిచ్చన్న ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బిచ్చన్న సీఈ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుడిగా, సామాజిక సేవకర్తగా, బహుజన గీతాలు పాటకుడిగా, వందే భారత్, జాతీయ సమైక్య అవార్డు బి టి పి ఎస్ ఉద్యోగి సిద్దెల హుస్సేన్ అందుకోవడం. ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. అదేవిధంగా కళ లు కళాకారులు ఎప్పుడు సమాజ హితం కోరే విధంగా, వారి ఆటపాటలను ప్రజలకు చేరువ చేయాలని. తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ 1535 యూనియన్ జాతీయ అధ్యక్షులు వజీర్, రీజినల్ అధ్యక్షులు, వెలదండి ప్రసాద్, రాష్ట్ర నాయకులు వెంకటేశ్వర్లు, వీరబాబు,నరసింహారావు,కుంజ కృష్ణ,సాంబ, ఆరిఫ్,రత్నాకర్, సునీత రమాదేవి, తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్‌ను విమర్శించే నైతిక హక్కు రేగాకు లేదు

### పినపాక కాంగ్రెస్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు

**పినపాక, ఆగష్టు 25 (పీపుల్స్ డైరీ) :** మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావుకు కాంగ్రెస్ పార్టీని, రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు లేదని పినపాక కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పేరం వెంకటేశ్వర్లు తీవ్రంగా విమర్శించారు. పినపాక మండలం బయ్యారం క్రాస్‌రోడ్డు వద్ద ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో మండల కాంగ్రెస్ నాయకులు కంది విజయ్, మాజీ సర్పంచ్ తోలం కళ్యాణి, హేమంత్ రెడ్డి, గుట్టయ్య, సర్పంచులు సమ్మయ్య, కారం పాపారావు, మట్ట బాబురావు, పూనెం ఉమా మహేశ్వరి, తొలేం స్వప్న, కనితి సుమలత, ఉప సర్పంచులు పాల్గొన్నారు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **KONDAPARTHI KIRAN,** PRINTED AT RATNA GRAPHICS, 2-3-703/7, THIRUMALA NAGAR COLONY, OPP : POLICE LINE, AMBERPET, HYDERABAD, TELANGANA - 500013, PUBLISHED AT H.NO. 3-4-396, NEW RAYAPURA, HANAMKONDA, WARANGAL, TELANGANA - 506001.
**EDITOR : KONDAPARTHI KIRAN.RNI NO: TEL/TEL/2009/28544, CELL:9493019044,** e-mail : peoplesdairydaily@gmail.com